## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:99 | బుధవారం నవంబర్ 05 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కార్తిక పౌర్ణమి విశిష్టత..

కార్తిక్యాదిషు సంయోగే కృత్తికాది ద్వయం ద్వయమ్

# జ్వాలా తోరణం వెనుక పురాణ గాథలు తెలుసా?

అన్యోపాన్త్యౌ పృమశ్చ త్రిధా మాసత్రయం స్మృతమ్ (సూర్య సిద్ధాంతం)



'కార్తికంతో సమానమైన మాసం లేదు. విష్ణుదేవుడితో సమానమైన దేవుడు లేదు. గంగతో సమానమైన తీర్థం లేదు' అని పురాణోక్తి. ఆధ్యాత్మిక సాధనకు పేరొందిన కార్తిక మాసం(%ఖుతీ్తీబఅఝు మీఝఎ% 2025).. అత్యంత పవిత్రం, మహిమాన్వితమని భక్తుల విశ్వాసం. ఇది శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెబుతారు. పూర్ణిమ తిథి కృత్తికా నక్షత్రంతో కలిసినప్పుడు కార్తిక మాసం అవుతుంది. ఈ ఏడాది నవంబర్ 5 (బుధవారం) కార్తిక పూర్ణిమ. పంచమ వేదాంగమైన ప్రాచీన సూర్య సిద్ధాంత పంచాంగ గణిత రీత్యా పూర్ణిమ నవంబర్ 5, 2025 30 ఘడియల 48 విఘడియలు అనగా బుధవారం సాయంత్రం 6.35 గంటల వరకు ఉంది. ఈ పూర్ణిమ సందర్భంలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా ఉంటాడు. చంద్రుడు మనః కారకుడు. చంద్రకిరణాలు అమితంగా భూమిపై, నీటిలో పడటం వల్ల మనసు ప్రశాంతమవుతుంది. ఏడాది మొత్తంలో మనం చేసే స్నానాల్లో 'కార్తిక' స్నానం విశేషమైంది. కార్తిక పౌర్ణమి రోజు ఆచరించాల్సిన విధులు శాస్త్రసమ్మతంగా అత్యంత పుణ్యప్రదమైనవిగా పేర్కొంటారు.

పేజీ 2లో ▶

## లాలూ తాతలు దిగొచ్చినా..

### ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా



బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు.

2లో..

## రోడ్డెక్కిన సీఎం.. 'ఎస్ఐఆర్'కు వ్యతిరేకంగా నిరసనలు



2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీ..

## పలువురు మృతి



ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్‌పూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది

2లో..

## సీఎం చంద్రబాబుతో భారత హైకమిషనర్ భేటీ



అమరావతి: లండన్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబుతో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ అయ్యారు. యూకేలోని వివిధ వర్సిటీలు ఏపీతో 4 అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటుపై ఈ సందర్భంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు అంశంపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. వర్సిటీలు, విద్యాసంస్థల మధ్య విద్యార్థుల ఎక్స్ఛేంజ్ అంశంపై విక్రమ్ దొరైస్వామితో సీఎం మాట్లాడారు.

## పెట్టుబడుల విషయంలో పూర్తిగా సహకరిస్తాం: సీఎం



- జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం సీఎంతో భేటీ.
- డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీ (%+జజ%) ప్రారంభిస్తున్నట్లు వివరణ.
- జీసీసీ ఏర్పాటుతో రెండేళ్లలో వెయ్యి మందికి ఉపాధి లభిస్తుందని జర్మనీ బృందం వెల్లడి.
- ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేయడానికి సహకరించాలని సీఎం కోరిక.
- జర్మనీ టీచర్లను నియమించి విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించాలని విజ్ఞప్తి.

2లో..



## ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

### అపరెల్ గ్రూప్‌ను ఆహ్వానించిన మంత్రి నారాయణ



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం పురపాలకశాఖ మంత్రి నారాయణ దుబాయ్ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మంగళవారం ఉదయం అపరెల్ గ్రూప్ చైర్మన్ నీలేష్ వేద్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఫ్యాషన్, ఫుట్‌వేర్ రంగాల్లో అపరెల్ గ్రూప్ 14 దేశాల్లో ప్రసిద్ధి పొందింది. పేజి 2లో

## ఆధార్ కార్డులో జనన తేదీ సవరణకై విజ్ఞప్తి

**కుందుర్పి (మండల కేంద్రం), అనంతపురం జిల్లా.**

**విషయం:** ఆధార్ కార్డులో జనన తేదీ (Date of Birth) తప్పుగా నమోదైనందున, దానిని సవరించమని విజ్ఞప్తి.

నేను, కె. బైరవశెట్టి, తండ్రి పేరు గోవిందప్ప, కుందుర్పి గ్రామం నివాసిని. నా ఆధార్ నంబరు: 2748 4228 2455.

పాఠశాల స్టడీ సర్టిఫికెట్ ప్రకారం, నా నిజమైన జన్మదినం 12.06.1965 (జూన్ 12, 1965).

అయితే, నా ఆధార్ కార్డులో పొరపాటున జన్మదినం 1976 అని తప్పుగా ముద్రించబడింది. దీని వలన నా వయస్సు తక్కువగా చూపబడుతోంది. దయచేసి, ఆధార్ కార్డులో తప్పుగా నమోదు చేయబడిన జనన తేదీని 12.06.1965 గా సవరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఈ పత్రికా విజ్ఞప్తి ద్వారా కోరుతున్నాను.

**-ఇట్లు**

**కె. బైరవశెట్టి**

**తండ్రి: గోవిందప్ప**

**ఇంటి నంబరు: 7-61**

**గ్రామం/మండలం: కుందుర్పి**

**తాలూకా: కళ్యాణదుర్గం**

**జిల్లా: అనంతపురం**

## తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

2లో..

## సుక్మా అడవుల్లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ స్వాధీనం



చర్ల: సుక్మా అడవుల్లో భద్రతా దళాలు చేపట్టిన ఓ ఆపరేషన్‌లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నాయి. జిల్లాలోని గోంగూడ -కంచాల అడవుల్లో డీఆర్ జీ(డిస్టిక్ రిజర్వ్ గార్డ్) బలగాలు మంగళవారం కూంబింగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టుల ఆయుధ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని గుర్తించాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతం నుంచి 17 రైఫిల్స్, రాకెట్ లాంచర్లు , ఆయుధాల తయారీ సామగ్రి, పరికరాలను స్వాధీనం చేసుకున్నాయి.

## చిన్నారితో అసభ్య ప్రవర్తన..

### హైదరాబాద్‌లో డ్యాన్స్ మాస్టర్ అరెస్టు




2లో..

## ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం మేనవోలు గ్రామంలో ఇసుక ట్రాక్టర్లు నిలిపివేసిన గ్రామస్తులు

జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



మినవోలు గ్రామం ఇసుక ర్యాంపు నుంచి అక్రమ ఇసుక తోలకాలు అరికట్టాలని గ్రామస్తుల డిమాండ్తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఇసుక అక్రమా రవాణా జరుగుతుందని తెలుసుకొని ట్రాక్టర్లు నిలిపివేసిన గ్రామస్తులుఎర్రుపాలెం తహసీల్దార్ గారికి,స్థానిక ఎస్ఐ గారికి సమాచారాన్ని అందజేసిన గ్రామస్తులుఅధికారుల తక్షణమే స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న మినవోలు గ్రామస్తులు

## జిల్లా విద్యా అధికారి గారికి,ఖమ్మం జిల్లా.

### మాధ్యమంగా: ప్రధానాధ్యాపకులు / మండల విద్యా అధికారి గారికి

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడం, ఎస్సీ విద్యార్థులపై కుల వివక్షతో హీనంగా ప్రవర్తించిన ఘటన గురించి ఫిర్యాదు.మహోదయుడు గారికి,మా పాఠశాలలో [జడ్.పి.హెచ్.ఎస్], 3-11- 2025 న మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలు తీసుకునే అన్నంలో పురుగులు కనిపించాయి. ఈ విషయాన్ని కొంతమంది ఎస్సీ (షెడ్యూల్డ్ కులం) విద్యార్థులు సంబంధిత వంటమనిషి / పాఠశాల సిబ్బందిని అడిగారు.అయితే, ఆ సిబ్బంది విద్యార్థుల పట్ల చాలా హీనంగా, కుల అహంకారంతో ప్రవర్తిస్తూ "మీరు ఎస్సీలే కదా, మీరు దున్నపోతుల మాంసం, బర్రెల మాంసం తింటారు, పురుగులు తినలేరా?" అని అవమానకరంగా మాట్లాడిన ఘటన జరిగింది.ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు, పాఠశాల వాతావరణంలో కుల వివక్షతను ప్రోత్సహించే సంఘటన. ఈ ఘటనను గౌరవనీయులు దయచేసి విచారించి, దానికి కారణమైన వ్యక్తులపై తగిన విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని నమ్రంగా కోరుచున్నాము.జమలాపురం పేరెంట్స్.

## మధిర జడ్.పి.హెచ్.ఎస్ హవా విద్యార్థుల హవా



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..


నిన్న తనికెళ్ల సెయింట్ అలోసిస్ హై స్కూల్లో జరిగిన అండర్ 17 బాలికల జిల్లాస్థాయికబడ్డీ పోటీల నందు మధిర హరిజనవాడ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి మధిర మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసినారు.

జడ్.పి. హెచ్.ఎస్ హరిజనవాడ పాఠశాల నుండి భూక్య బిందు, భూక్య సరిత, మాలోతు రాజేశ్వరి జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని మధిర మండలాన్ని ప్రథమ స్థానంలో గెలుపొందడానికి కృషి చేశారు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందూరు విజయ శ్రీ మేడం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్ జ్యోతి, ఎస్కే నాగూర్ వలి, కే శ్రీనివాసరావు, పి రాజ్యలక్ష్మి, ఎస్.కె. శంషాద్, జి శ్రీనివాసరావు, ఎన్ వై ఎన్ భట్టాచార్య,ఎం రాజశేఖర్, ఆర్ సమత, ఎస్కే లాల్ అహ్మద్, వి శంకరరావు క్రీడాకారులను మరియు పిడి బొందిలి చైతన్యను అభినందించారు.

## నేడు సిద్ధప్ప ఆశ్రమంలో గురుపూజోత్సవం

జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 4: ( కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలో సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నారు. తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచిన సిద్ధప్ప విగ్రహం వద్ద ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సిద్ధప్ప వరకవి చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు జరుపుతారు. అనంతరం ఆశ్రమంలో గల సిద్ధప్ప వరకవి సమాధి వద్ద గురుపూజోత్సవం, కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుతారు. సరస్వతీ పూజ, గాయత్రి యజ్ఞం, భజనలతోపాటు అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి సిద్ధప్ప భక్తులు, అభిమానులు, శిష్యులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు. పౌర్ణమి వేడుకలకు ఆశ్రమాన్ని సిద్ధం చేసినట్లు బాధ్యులు అనంతవరం మాణిక్యలింగం, కుటుంబ సభ్యులు తెలిపారు.

## లాలూ తాతలు దిగొచ్చినా..

మొదటి పేజీ తరువాయి

బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్‌'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు.

అధికారంలోకి వస్తే.. మహిళల ఖాతాల్లోకి రూ.30వేలు: తేజస్వీ యాదవ్

ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్

ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.ం

## రోడ్డెక్కిన సీఎం..

### 'ఎస్ఐఆర్'కు వ్యతిరేకంగా నిరసనలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ ఆందోళనకు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నాయకత్వం వహించారు. మంగళవారం కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ సమగ్ర సవరణ భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. బెనర్జీతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల మేర ఈ మార్చ్ కొనసాగింది. దాంతో ఆ దారులన్నీ తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలతో నిండిపోయాయి. అయితే ఈ నిరసనలపై భాజపా తీవ్రంగా మండిపడింది. భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా టీఎంసీ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మమతా బెనర్జీ దీనిలో లోపాలను ఎత్తి చూపాలనుకుంటే.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలి" అని వ్యాఖ్యలు చేశారు.

లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను చేపట్టనున్నట్లు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది సంగతి తెలిసిందే . "అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్లో జరగనున్న రెండో దశలో 51 కోట్లమంది ఓటర్లు భాగం కానున్నారు" అని తెలిపింది. ఈసీ ప్రకటించినట్లుగా ఈ రోజు (నవంబర్ 4) నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే బిహార్‌లో ఎస్ఐఆర్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఎన్డీయే పార్టీలు మినహా ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్‌ను విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

## ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీ.. పలువురు మృతి

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్-హావ్‌డా లైన్ మార్గంలో రైల్వేరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు

## పెట్టుబడుల విషయంలో పూర్తిగా సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మంగళవారం సీఎంతో భేటీ అయ్యింది. రాష్ట్రంలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ డేటా సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు.మరోవైపు జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం కూడా సీఎంతో భేటీ అయ్యింది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు సీఎంకు వివరించింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి మైకేల్ బృందాన్ని కోరారు. జీసీసీ ఏర్పాటుతో రెండేళ్లలో వెయ్యి మందికి ఉపాధి లభిస్తుందని జర్మనీ బృందం వెల్లడించింది. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేసేందుకు సహకరించాలని సీఎం కోరారు. జర్మనీ టీచర్లను నియమించి విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ.. జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు.

## ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

మొదటి పేజీ తరువాయి

ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా అపరెల్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి నారాయణ ఆహ్వానించారు. ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్‌తోనూ నారాయణ భేటీ అయ్యారు.షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ దుబాయ్ కేంద్రంగా అనేక దేశాల్లో వ్యాపారాలు నిర్వహిస్తుంది. రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆయా కంపెనీలకు మంత్రి ఆహ్వానం పలికారు.

## కార్తీక పౌర్ణమి విశిష్టత..

మొదటి పేజీ తరువాయి

**శ్లో కార్తిక్యాం కృత్తికా యోగేయః**

కుర్యాత్స్వామి దర్శనం సప్తజన్మ భవేద్విప్రో ధనాఢ్యో వేదపారగః

కార్తిక పౌర్ణమి రోజున కృత్తికా నక్షత్రం యోగం ఏర్పడినప్పుడు దైవదర్శనం, దీపదానం, స్నానం, జపం చేసినవారు మహత్తరమైన పుణ్యఫలాలను పొందుతారు. ఈ పౌర్ణమి రోజున గంగ, గోదావరి, కృష్ణా, తుంగభద్ర వంటి పవిత్ర నదులలో లేదా సమీపంలోని ఏదైనా తీర్థంలో స్నానమాచరించడం మహాపుణ్యం. నదీ స్నానం సాధ్యం కాని వారు ఇంట్లోనే గంగాజలం కలిపిన నీటితో స్నానం చేయవచ్చు. సాయంత్రం ఆకాశదీపం వెలిగించడం ప్రత్యేకమైన ఆచారం. ఈ రోజున సాలగ్రామదానం, ఉసిరికాయల దానం చేయడం పరమ పవిత్రమైనదిగా శాస్త్రాలు వర్ణిస్తాయి. అలాగే, దేవాలయం, ఇంటిలోని తులసి కోట వద్ద దీపాలను వెలిగించడం శ్రేయస్కరం. సంవత్సరంలోని 365 రోజులకు ప్రతీకగా 365 వత్తులతో దీపం వెలిగించడం ఒక విశిష్ట సంప్రదాయం.

"కార్తికేయ కృత దీక్షా పుణ్యం జన్మవిమోచనీ" అనే శాస్త్రవచనం ప్రకారం కార్తిక మాసంలో దీక్ష స్వీకరించడం జన్మబంధనాల నుంచి విముక్తిని కల్పిస్తుంది. కార్తిక పౌర్ణమి రాత్రి వెన్నెల కాంతిలో పరమాన్నం వండుకొని భుజించడం కూడా ఆచారంగా ఉంది. కార్తిక పౌర్ణమి రోజున శత్రువులపై విజయం కోసం దేవసేనాని అయిన కార్తికేయ స్మరణ చేయాలి. చంద్రోదయం జరిగేటప్పుడు కార్తికేయుణ్ని రక్షించిన ఆరు కృత్తికలను అగ్నిరూపంలో ఆరాధించాలి. కార్తిక మాసం, శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో శ్రీమహా విష్ణువు యోగ నిద్ర నుంచి కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని పురాణ వచనం.

ఈ మాసంలో ఆకాశం నక్షత్రాలతో కళకళలాడుతున్న పౌర్ణమి రోజుకు అపారమైన మహిమ ఉంది. కాశీలో ఈ రోజును "దేవ దీపావళి"గా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆ రాత్రి గంగా తీరమంతా వేలాది దీప కాంతులతో సుందర మనోహరంగా ఉంటుంది. దేవతలే భూమిపైకి వచ్చి దీపారాధన చేస్తారని ఇక్కడ విశ్వాసం. పంచభూత లింగాల్లో ప్రసిద్ధ దేవాలయమైన అరుణాచలంలో ఈ రోజు 'కృత్తిక దీపాన్ని' వెలిగిస్తారు. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠంలో కార్తికపూర్ణిమ రోజున లక్ష దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుతారు . అలాగే జగద్గురువులు ప్రత్యేకంగా కార్తిక శుద్ధ ఏకాదశి నుంచి కార్తిక పూర్ణిమ వరకు తుంగా హారతిని ఇస్తారు.

**జ్వాలాతోరణం వెనుక గాథలు తెలుసా?**

జ్వాలాతోరణం: ఈ రోజు చేసే స్నాన, దాన, దీప దానములతో పాటు కేవలం చూసినంత మాత్రంగానే అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే ఉత్సవం 'జ్వాలాతోరణం'. కార్తిక పౌర్ణమి సాయంత్రం వేళ ప్రతి శివాలయంలో ఆలయ ప్రాంగణంలో ఈ ప్రత్యేకమైన వేడుక జరుగుతుంది. ఆలయానికి ఎదురుగా రెండు ఎత్తైన కర్రలను నాటి.. వాటిని కలుపుతూ అడ్డంగా మరో కర్రను కడతారు. ఆ అడ్డ కర్రకు ఎండుగడ్డిని చుట్టి, నిప్పుతో వెలిగిస్తారు. ఇది జ్వాలలతో మండుతున్న తోరణ శివలింగంగా దర్శనమిస్తుంది. ఈ పవిత్రమైన తోరణం కింద నుంచి పల్లకిలో శివపార్వతులను దాటిస్తారు. ఆ తరువాత, భక్తులు కూడా ఈ జ్వాలాతోరణం కింది నుంచి దాటుతూ తమ జీవితాల్లోని సకల దోషాలు, పాపాలు తొలగిపోవాలని ప్రార్థిస్తారు.

జ్వాలాతోరణం వెనక రెండు ముఖ్యమైన పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి.

1. త్రిపురాసుర సంహారం : పూర్వం త్రిపురాసురులు అనే ముగ్గురు రాక్షసులను పరమశివుడు సంహరించిన రోజు ఇదే. అందుకే ఈ పౌర్ణమికి త్రిపుర పౌర్ణమి అని కూడా పేరు. దుష్టులను సంహరించి కైలాసానికి చేరిన తన భర్తకు ఎక్కడ దృష్టి దోషం (దిష్టి) తగులుతుందో అని భావించిన జగన్మాత పార్వతీదేవి, ఆ దోష పరిహారం కోసం ఈ జ్వాలాతోరణాన్ని ఏర్పాటు చేసినట్లు పురాణం చెబుతోంది. త్రిపురాసురుడనే రాక్షసుణ్ణి శివుడు సంహరించినందుకు ఆ విజయ చిహ్నంగా 'తులసిచెట్టు' వద్ద 365 వత్తుల దీపాన్ని వెలిగిస్తారు.

2. శివుడు హాలాహలాన్ని తాగటం: క్షీరసముద్రాన్ని చిలికినప్పుడు లోకాన్ని నాశనం చేయగల భయంకరమైన హాలాహలం (కాలకూట విషం) ఉద్భవించింది. దేవతలు, రాక్షసులు భయంతో పరుగుపరుగున పరమశివుడిని ఆశ్రయించారు. లోక కల్యాణం కోసం పరమశివుడు ఆ విషాన్ని స్వీకరించి, మింగకుండా తన కంఠంలోనే ఉంచుకున్నాడు. అప్పటి నుంచి ఆయన గరళ కంఠుడు (నీలకంఠుడు) అయ్యాడు. ఈ మహత్తర ఘట్టం జరిగిన తరవాత పరమశివునితో పాటు పార్వతీదేవి కుటుంబ సమేతంగా మూడుసార్లు జ్వాలాతోరణం దాటినట్లు చెబుతారు. ఈ తోరణంలో కాలి మిగిలిన గడ్డిని పశువుల ఆహారంలోనూ, ధాన్యం నిల్వ ఉంచే ప్రదేశంలోనూ ఉంచడం వల్ల పశువృద్ధి, ధాన్యవృద్ధి జరుగుతాయని విశ్వాసం.

3. నరక ద్వారం నుంచి విముక్తి: జ్వాలాతోరణం దర్శనం, దాని క్రింద నుంచి దాటడం వల్ల సర్వపాపాలు హరించి, ఆరోగ్యం చేకూరి, అపమృత్యువు నివారింపబడుతుందని శాస్త్రం వివరిస్తుంది. ముఖ్యంగా, దీని కిందనుంచి వెళ్లడం వల్ల నరకద్వార ప్రవేశం తొలగుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి.

దీపదానం : కార్తిక పూర్ణిమ రోజు ఉపవాసం ఉండటం, ఆలయంలో లేదా ఇంటి వద్ద దీపాన్ని వెలిగించడం విశేష ఫలాన్ని ఇస్తుంది. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఒక్క దీపమైనా వెలిగించి, ఈ కింది శ్లోకాన్ని పఠించాలి.

**కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః**

**జలే స్థలే యే నివసంతి జీవాః**

**దృష్ట్వా ప్రదీపం న హి జన్మభాగినః**

**భవంతి త్వం శ్వపచాహి విప్రాః**

ఈ దీపం వెలిగించిన ప్రభావంతో కీటకాలు, పక్షులు, దోమలు, చెట్లు, మొక్కలు, జలచరాలు, ఉభయచరాలు.. ఇలా అవి ఏ రూపంలో ఉన్నా ఆ రూపాల్లోనే అవి మోక్షం పొందాలని, వాటికి మరుజన్మ ఉండకూడదని ప్రార్థన. మనుషులుగా మనకు వేదం చెప్పిన మార్గంలో జ్ఞానం పొంది మోక్షం సాధించే అవకాశం ఉంది. కానీ, మిగతా జీవరాశులకు ఆ అవకాశం లేదు. ప్రకృతిలో మనకు ఉపకారం చేస్తున్న ఆ జీవులకు ప్రత్యుపకారం చేయడమే మన ధర్మం. అందుకే, వాటికి మోక్షం సిద్ధించాలని కోరుతూ దీపం వెలిగించి ఈ స్తోత్రాన్ని పఠించాలి. కార్తిక పౌర్ణమి మనకు బోధించే మూలసారం ఒక్కటే.. 'ప్రకాశమే జీవితం, అజ్ఞానమే చీకటి'. దీపం వెలిగించడం కేవలం ఒక పూజా విధి కాదు.అది మనలోని అహంకారం, ద్వేషం, అసూయ అనే అంధకారాన్ని తొలగించి.. ప్రేమ, జ్ఞానం, సద్గుణాలనే వెలుగును ప్రపంచమంతటా వ్యాపింపజేయాలని ఉపదేశించే ఒక మహత్తర ఆధ్యాత్మిక సందేశం.

## తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్ చైర్మన్‌గా, ప్రొఫెసర్ కోదండరాం, కంచ ఐలయ్య, ఆర్థిక, విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో పాటు ఉన్నత విద్యాసంస్థల నుంచి ముగ్గురు ప్రతినిధులను కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఫీజు రీయింబర్స్ మెంట్ పాలసీపై కమిటీ.. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను కమిటీ పరిశీలించనుంది. 3 నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. విద్యా సంస్థలు చేసిన సూచనలపై కూడా కమిటీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. గత నెల 28న ఇచ్చిన జీవోను ప్రభుత్వం తాజాగా బయటపెట్టింది.

## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తున్నారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయల వరకు బీమా కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. బీమా ద్వారా కనిష్ఠంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ఐకెపి సెంటర్ల సందర్శిన

- రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం కట్టించాలి
- ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్

జనసముద్రం న్యూస్ 05 నవంబర్ ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఐకెపి సెంటర్లను సందర్శించి రైతుల యొక్క బాధలను రైతు కష్టాలను తెలుసుకున్న బీజేపీ మండల నాయకులు.ఐకెపి సెంటర్లలో పది రోజులుగా వడ్లను నిల్వ ఉంచిన ఇప్పటివరకు కూడా మీల్లులు అలాట్మెంట్ లేక వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని.ఐకెపి సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవని కనీసం వడ్ల పైన కప్పడానికి టార్పన్ పరదలు కూడా ఇవ్వట్లేదని ఎండిన వడ్లను కొనుగోలు చేయడం లేదని. రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ అకాల వర్షాల వల్ల



కోసిన వడ్లు కూడా తడిసిపోయేలా చేస్తున్న ప్రభుత్వానికి ఐకెపి సెంటర్లకి రైతుల మీద చిత్తశుద్ధి లేదని అన్నారు.ఎల్కతుర్తి యార్డ్ లో ఐకెపి సెంటర్లో 20 లక్షల గన్ని బ్యాగులున్నా కూడా రైతులకు ఇవ్వకపోవడం పోయిన నెల 25వ తారీఖున ఐకెపి సెంటర్లు ఓపెన్ చేసి ఇప్పటివరకు కూడా ఒక క్వింటాల్ వడ్లు కొనక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తప్ప రైతుల గోడు వినపడదా,పండించిన పంటను కొనుగోలు చేసేవారు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఇది కూడా మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడట్లేదా అని మండిపడ్డారు.ఇప్పటి కి మిల్లుల అలాట్మెంట్ సరిగ్గా లేకపోవడం కమిషన్ల బేరం కుదరకపోవడం కోసమా అని ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు విమర్శ చేశారు.ఇది రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమ లేక రైతులను వేధించే ప్రభుత్వమా రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని ఇప్పుడున్న ఈ ప్రభుత్వం ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని గుర్తుచేశారు ఎండబోసిన వడ్లు తడిసి మొలకెత్తే పరిస్థితికి వచ్చినాయి అని ఇప్పటికైనా ప్రభుత్వం వేగంగా వడ్ల కొనుగోలు చేయాలని రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం కట్టించాలని ఏల్కతుర్తి బిజెపి మండల పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఇలాగే వడ్ల కొనుగోలులో జాప్యం జరిగితే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని రైతులతో కలిసి రోడ్లపైన ధర్నాలు చేయడానికి అయినా సిద్ధమని రైతుల బాధలను చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. జనగాం కిష్టయ్య.కోడం రమేష్. ఠాకూర్ సామ్సంగ్. అంబిర్ శ్రీనివాస్. అల్లికుమార్. దాసరి సాయి తేజ. బాడిశే కుమారస్వామి. మన్నుర్తి తిరుపతి యాదవ్ స్థానిక రైతులు పాల్గొన్నారు..

# రక్తపు మడుగులో రహదారులు







- ట్రాక్టర్ ను ఢీ కొట్టిన బస్సు
- రోడ్డు పక్కన బోల్తాపడ్డ వడ్ల లోడు ట్రాక్టర్
- మంగళవారం ఉదయం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట బ్రిడ్జి వద్ద ఘటన

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 04

ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయి. ఈ వారం రోజుల్లో మూడు చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు చూస్తే మన రహదారులు కాస్తా మృత్యు ద్వారాలుగా కనిపిస్తున్నాయి. రోడ్లపై నడుచుకుంటూ పోయినా, బైక్, ఆటో, ప్రైవేట్ లేదా ప్రభుత్వ బస్సు, రైలు, విమానల్లో ప్రయాణం చేసిన మన ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోతోంది. మొన్న కర్నూల్లో దాదాపు 19 మంది సజీవ సమాధి కాగా, నిన్న చేవెళ్ల వద్ద దాదాపు 20 మందికి పైగా మరణించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా.. రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట బ్రిడ్జి మీద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

## వడ్ల లోడు ట్రాక్టర్ను ఢీ కొట్టిన బస్సు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట బ్రిడ్జి రాజీవ్ రహదారిపై ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. వడ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనక నుంచి బస్సు ఢీ కొట్టినట్లు స్థానికులు చెప్పిన సమాచారం. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు బస్సులో ఉన్న 15 మందికి ప్రయాణికులకు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సమాచారం అందుకున్న కరీంనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బస్సులోని ప్రయాణికులను బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.హైదరాబాదు నుంచి మెట్టుపల్లికి వెళ్తుండగా రేణికుంట బ్రిడ్జి వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రమాద సమయంలో బస్సు 50 స్పీడ్‌తో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. వేగం తక్కువగా ఉండటం వల్లే ప్రమాద తీవ్రత తక్కువ ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొన్నారు. బస్సులో అందరూ నిద్రపోతూ ఉండటం వల్ల.. బస్సు అద్దాలు గుచ్చుకున్నాయని పోలీసులు వెల్లడించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులు కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తిమ్మాపూర్ బస్సు ట్రాక్టర్ ప్రమాదం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి

మణిపూర్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తిమ్మాపూర్ రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే కరీంనగర్ జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తిమ్మాపూర్ పోలీసులతో మాట్లాడి ప్రమాద ఘటనపై ఆరా తీశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు.రాష్ట్రంలో వరుస రోడ్డు ప్రమాదాలపట్ల బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రయాణీకుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ,ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు.

# యువజనుల గొంతుక డివైఎఫ్ఐ

- బిజెపి ప్రభుత్వం మతోన్మాద చర్యలపై పోరాటాలు
- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు

జన సముద్రం న్యూస్ 4 నవంబర్

బిజినపల్లి మండలం

బిజినపల్లి మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) యువజనల గొంతుకని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా మంగళవారం బిజ్నిపల్లి మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జెండాను జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 1980



పంజాబ్ రాష్ట్రం లూథియానాలో నవంబర్ 1 2 3 తేదీలలో జరిగిన సమావేశాలలో మహాసభలు నిర్వహించుకుని అన్ని రాష్ట్రాల యువజన సంఘాలను కలుపుకొని డివైఎఫ్ఐ ఏర్పడిందని ఆయన అన్నారు 15 లక్షల సభ్యత్వంతో ప్రారంభమైన డివైఎఫ్ఐ యువజన సంఘం ఇప్పుడు కోటి సభ్యత్వంతో దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం అవతరించిందని ఆయన తెలిపారు భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకపోవడంలో డివైఎఫ్ఐ ముందు భాగాన నిలిచిందని ఆయన అన్నారు 45 సంవత్సరాలుగా యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేపట్టడమే కాకుండా యువత సత్ప్రవర్తనతో నడిపీయడంలో డివైఎఫ్ఐ వినలేని కృషి చేస్తుందని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత శక్తి నిర్వీర్యం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలోకి మన ధర్మ సిద్ధాంతాన్ని చేర్చి దేశాన్ని తిరోగమనం అయ్యే విధంగా పూనుకుంటుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద చర్యలపై డివైఎఫ్ఐ ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహకారదర్శి చంద్రశేఖర్ డివైఎఫ్ఐ మండల నాయకులు శేఖర్, రమేష్, మహేష్, బాబర్, సద్దాం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

- పిఆర్టియుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల నవంబర్ 04 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జీవో ఎంఎస్ నెంబర్ 25 తేదీ 12.08. 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో



సంఖ్యా పరంగా మరియు మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని అన్నారు.

## ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ

వెల్దండ,నవంబర్,05(జనసముద్రం న్యూస్)



మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికిబండ తండకి చెందిన మూడవత్ కేశ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెల్లారు, స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మూడవత్ కేశ కు 21,000 వేల రూపాయల చెక్కును మంగళవారం కృష్ణ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమం లో గుద్దటి లక్ష్మారెడ్డి, నెంట శ్రీను,శివదనుసు మాడ్గుల వెంకటయ్య,మోత్య నాయక్, శివరాం నాయక్,సుధాకర్,తిరుపతి నాయక్,అనిల్, రాజేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, ప్రశాంత్,సంతోష్ నాయక్, ఉదేయ్ నాయక్,వినోద్, జంగన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టి షాపులోకి దూసుకెళ్లిన కారు

## తృటిలో తప్పిన ప్రమాదం

జనసముద్రం న్యూస్ శంకరపట్నం నవంబర్ 04



శంకరపట్నం ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కరీంనగర్%-%జమ్మికుంట వైపు వేగంగా దూసుకుపోతున్న టీస్ 13ఫ్ బి 2503 నంబర్ కారు, నిద్రమత్తులో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపు తప్పి బీభత్సం సృష్టించింది.కేశవపట్నం వద్ద ఉన్న ఓ హెూటల్ పక్కన కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టి కింద పడేసింది. అదే వేగంలో ఎదురుగా ఉన్న కిరాణా షాపు ముందు పార్క్ చేసిన టీస్ 02ఫ్ఇ 4648 నంబర్ బైక్, ఇనుప మెట్లు, షాపు ముందు భాగాన్ని ఢీకొట్టింది. అదే వేగంతో రాజస్థాన్‌కు చెందిన జిలేబి తయారు చేస్తున్న చిరు వ్యాపారి షాపు వైపు దూసుకెళ్లింది. ఢీ కొట్టిన ప్రభావంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది.అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదం వల్ల పెద్ద ప్రాణనష్టం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.



## గడ్డి మందు తాగి హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం..

జనసముద్రం న్యూస్ జమ్మికుంట నవంబర్ 04

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేకెత్తించింది. జమ్మికుంట పట్టణంలోని ఎస్వి పాఠశాల విద్యార్థులు





హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారని అయితే విద్యార్థులు హాస్టల్ నుండి బయటికి వెళ్లి ధూమపానం సేవిస్తున్నారని సమాచారంతో సోమవారం ఉపాధ్యాయులు, రామ్ చరణ్ మరియు చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులు తీసుకురావాలని చెప్పారు.దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం రాత్రి 12 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం హుటాహుటిన పట్టణంలోని సంజీవని హాస్పిటల్ కు తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని సమాచారం. యాజమాన్యం నిర్లక్ష్యం వలన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ నవంబర్:04**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు ఆయన పాఠశాల నిర్వహణ పరిశుభ్రత విద్యార్థుల హాజరు సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు మంగళవారం పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల భాగస్వామ్యంతో తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు అది ఒక సమగ్ర ప్రక్రియ అందులో ప్రధానోపాధ్యాయులు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి అలాగే విద్యా ప్రమాణాలు క్రమశిక్షణ పరిశుభ్రత విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి అని అన్నారు



పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్ కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్ పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి అలాగే మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ పాఠశాల పీఎం శ్రీ పాఠశాల కావడంతో ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం పెంపొందుతుందని క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాల ప్రాంగణం బయట



నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి కలెక్టర్ సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల కు సూచించారు భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు విద్యా ప్రమాణాలు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ పి ఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 4)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన ఎంఆర్పిఎస్. ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ గారు లక్ష్మణ్ మాదిగ గారు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఈ నెల 17న ఛలో ఢిల్లీ విజయవంతానికై ఈ నెల 6న కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్.



ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది ముఖ్య అతిథులు పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ గారు హాజరు కానున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగలరని కోరుచున్నాను

ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ చెన్నమనేని పురుషోత్తం రావు ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ లు సావనపెల్లి రాకేష్ మాదిగ దొబ్బల ఆనంద్ మాదిగ తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ చందుర్తి మండల అధ్యక్షులు తర్రె శంకర్ మాదిగ రుద్రంగి మండల అధ్యక్షులు దయ్యాల నారాయణ మాదిగ ముస్తాబాద్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గసికంటి కళ్యాణ్ మాదిగ బడుగు సంజీవ్ మాదిగ కట్కూరి ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ (రేవంత్) దే విజయం.

**జన సముద్రం న్యూస్ నవంబర్ 4 బ్యూరో చీఫ్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ( రేవంత్) దే విజయమని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు. శ్రీరేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల వారికి ఒక్క రూపాయి కే కోటా షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తూ ప్రజల అభిమానం పొందుతోందని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ద్వారా విద్యార్థినులతో పాటు కోట్ల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, ఉచిత బస్ కారణంగా పాఠశాలలకు వెళ్లే బడుగు బలహీన వర్గాలవిద్యార్థినుల సంఖ్య కూడా పెరుగుతూ వారికి సౌకర్యంగా ఉందని రవికుమార్



తెలిపారు. గత రెండు దశాబ్దాల మంత్రివర్గంలో అవకాశం లేని బ్రాహ్మణులకు రేవంత్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం లో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లభించడంతో మరియు

గత ప్రభుత్వ హయాంలో విడుదల కావలసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు25కోట్ల రూపాయలు రేవంత్ ప్రభుత్వం విడుదల చేయడం వల్ల బ్రాహ్మణ సమాజం కూడా తమ మద్దతుకాంగ్రెస్ కే ఇస్తుందని, బ్రాహ్మణ సంఘ నేతలు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబు అక్రమ అరెస్టు తో అసంతృప్తి చెందిన ఆ వర్గం వారి ఓట్లు కూడా కాంగ్రెస్ కి లభించే అవకాశం అధికంగానే ఉన్నదని , బీసీ రిజర్వేషన్ల వివాదం నడుస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.సి వర్గానికి చెందిన వాడయినందున జూబ్లీహిల్స్ ఎన్నికలలో అధిక సంఖ్యలో బీసీల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికి లభిస్తుందని దీంతో రేవంత్ రెడ్డి విజయం ఖాయమని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ తెలిపారు.

# కుల మతాల కు అతీతంగా గ్యార్వి షరీఫ్ పండుగ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణం లోని మీనా నగర్ లొ హిరకర్ శ్రీను గారి ఆధ్వర్యంలో లొ గ్యార్వి మాసం లొ ముస్లిం సుదారులు ఈ పండుగ ను ఘనంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా హిరకర్ శ్రీను గారు తన నివాసం లొ ముస్లిం సుదారులు పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం మాజీ



మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గ్యాస్ చిన్న రమేష్ మత్తు బాలయ్య తదితరులు



పాల్గున్నారు.

# విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా కట్ట నాగభూషణాచారి

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట, నవంబర్ 04**



హుజురాబాద్ నియోజకవర్గం 2026-2028 సంవత్సరం నూతన విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక సమావేశము జమ్మికుంట చాణిక్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేశారు. జిల్లా వోపా ఎన్నికల అధికారిగా వేములవాడ మధుసూదనా చారి, ముఖ్య అతిథులుగా జిల్లా వోపా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, గాలిపెల్లి బ్రహ్మచారి, లింగన్నపేట సత్యం హాజరైనారు. ఈ సమావేశంలో వోపా హుజురాబాద్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా అధ్యక్షులుగా కట్ట నాగభూషణాచారి, ప్రధాన కార్యదర్శిగా మునిగంటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ విజయగిరి తులసిదాసు, ఉపాధ్యక్షులుగా, మామిడోజు సదానందచారి, తాటికొండ భద్రాచారి, కార్యదర్శులుగా వడ్లూరు సత్యనారాయణ, పెద్దప్యాట ఇందుమూర్తి, ఆర్థిక కార్యదర్శిగా శ్రీరంగు ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారులుగా చిట్టిమల్ల మల్లికార్జున్, కట్ట రాజావీరాచారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపల్లి రాజయ్య, శ్రీరామోజు సందీప్, కార్యవర్గ సభ్యులుగా, మునిగంటి సుధాకర్, మామిడోజు సత్యనారాయణ, ముత్తోజు బిక్షపతి, కలికోట జయప్రకాష్, విజయగిరి ఈశ్వరయ్య, పెద్దప్యాట సతీష్, ముడుపు రాజేష్, వల్లముపట్ల ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజురాబాద్ వోపా నియోజకవర్గం అధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యుడికి, జిల్లా నాయకులకు, అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

## •జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 04**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ప్రచార కార్యక్రమంలో నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ విద్యావంతుడు స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే నేతగా పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారని పేద ప్రజలకు చిన్న శ్రీశైలం యాదవ్ సాయం చేయడంలో ముందుంటారని పేర్కొన్నారు. తండ్రి బాటలో నడుస్తున్న నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా



ఉన్నారని తెలిపారు. నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్ద ఎత్తున చేపడుతున్నారని రాజేందరావు పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన ఇంటలెక్చువల్ విద్యావంతులు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. వారితోను రాజేందర్ రావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# ప్రజలకు సత్వర న్యాయం విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 4)**

ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ గారు మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలన ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ గారి వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.

# బీసీ ఎస్టి ఎస్సి జేఏసీ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి.42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రిప్రెజెంటేషన్ జరుగుతుంది అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో బీసీ జేఏసీ మరియు బీసీ ఎస్ టి ఎస్సి జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి 42% విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్పు మరియు కామారెడ్డి డిక్లరేషన్ అమలు గురించి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ రాంపాక సుధాకర్ మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని మీడియా మిత్రులకు ప్రజలకు తెలియపరుస్తున్నాము. ముఖ్యంగా డిమాండ్స్ రాష్ట్రంలోని పిల్ నెంబర్ 3 మరియు 4 ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాం 2) రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం 3) 42% రిజర్వేషన్ లో ఉప వర్గీకరణ సబ్ క్యాటగిరేషన్ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. 4) కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలి మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 5)రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిధ్యం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగ కోరుతున్నాం.దాసరి లక్ష్మినివాస్ మహబూబాబాద్ మండల భాద్యులు, మంగళపెల్లి రాజకుమార్ ఎం జె ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, రాయల రమేష్ ఎం జె ఎస్ సీనియర్ నాయకులు, పెండ్యాల బాబు, దోనక ఐలయ్య డి.ఎస్.పి తొర్రూర్ మండల అధ్యక్షులు, కొమ్ము ఎల్లయ్య డి.ఎస్.పి నర్సింహులపేట మండల అధ్యక్షులు, తనికేటి రాజా రేపల్లి నరేష్ కుమార్ రజక, పద్మశాలి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల చేయాలని దీక్ష...

- వినాయక చౌరస్తా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల...
- ఎమ్మెల్యేకు కుంభం అనిల్ కుమార్ వినతి పత్రం....





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరవధిక బంద్ రెండవ రోజున కూడా కొనసాగింది. ఈ సందర్భంగా నేడు వినాయక చౌరస్తా నందుగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహనికి ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు వినతిపత్రం సమర్పించారు. మరియు అలాగే భువనగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ గారికి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "రెండవ రోజు కూడా బంద్‌లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు పాల్గొన్నాయి అని, ఈ రోజు మేము డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించడం ద్వారా విద్యా హక్కు కోసం మమ్మల్ని గౌరవించేలా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని తెలిపారు. శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని, తక్షణమే బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మనిపాల్ రెడ్డి మరియు పలు కళాశాలల ప్రిన్సిపల్ లు మరియు అధ్యాపకులు హాజరైనారు.

# ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీ ముక్త్ భరత్ అభియాన్ కార్యక్రమం



జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 4)

ఎల్లారెడ్డిపేట మండల వైద్యాధికారిణి డాక్టర్ సారియా అంజూమ్ గారి ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిపేట 20 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్.రజిత గారి పిలుపు మేరకు పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్ డాక్టర్ శంకర్ గారు 20 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల బియ్యం పప్పు నూనె పల్లి గ్రుడ్లు ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డాక్టర్ సారియా అంజూమ్ గారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారని డాక్టర్ రజిత గారు టీబి వ్యాది రాకుండ తగు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ప్రభుత్వ డెలివరీలు పెంచాలని సిబ్బందికి చెప్పడం జరిగింది. కాలానుగుణ వ్యాదులు రాకుండ డ్రై కార్యకలాపాలు చేయాలని చెప్పడం జరిగింది. ఎన్ సి డి స్క్రీనింగ్ డైలీ చేయాలని చెప్పడం జరిగింది టీబి పి ఓ డాక్టర్ అనిత సిహెచ్ఓ బాలచందర్ టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టి ఎస్ టీబి నోడల్ పద్మ, పాల్గొన్నారు.

# సిసిఐనిబంధనలను మార్చాలి లింగాల



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..

ఈరోజు కాజీ పురం దగ్గర ఉన్న సీసీఐ కేంద్రాన్ని మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు గారు సిసిఐ కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించినారు తరువాత వారు మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైతులకు పెద్దగా ఉపయోగ లేకుండా పోయిందని వారం రోజులు కాలంలో కేవలం 180 కింటాలు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు అందుకని ఈ కేంద్రం రైతులకు ఉపయోగపడాలి అంటే సీసీఐ నిబంధనలో మార్చాలని రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానం మార్చాలి.తేమశాతం పరీక్ష కేంద్రాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామంలో ఉండేది ఇప్పటికీ అదే విధానాన్ని కొనసాగించాలి.రైతు ఎకరానికి ఏడు గంటలు కొనడం అనే సీలింగ్ విధానం ఎత్తివేయాలి.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటం వలన తేమ శాతం లో 18 వరకు కొనుగోలు చేయాలి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం భరించాలి. కొనుగోలు కేంద్రాలు మార్కెట్ యార్డ్ లోని ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు మండల కార్యదర్శి..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సోమాజిగూడ డివిజన్ 282 బూత్ లో ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ఇంటింటికి ప్రచారం..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సోమాజిగూడ డివిజన్ 282 బూత్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపు కోసం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించి గడపగడప ప్రచారం నిర్వహించి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని ప్రార్థిస్తున్నాముఈ కార్యక్రమంలో అత్తర్ రాచమల్ల రమేష్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు , 282 బూత్ కమిటీ సభ్యులు కార్తీక్ యాదవ్, శ్రవణ్ కుమార్, ప్రేమ్ కుమార్ గౌడ్ ,శివకుమార్, టిప్పు సుల్తాన్, పరాన్ ,టాకూరి ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.04)



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని పెద్ద పలుగు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న పలుగు తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కీర్తిశేషులు బానోత్ కోటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూడవత్ వాణి వీరు నాయక్,బానోత్ కవి నాయక్,బానోత్ బినా నాయక్,ధరావత్ శ్రీకాంత్ నాయక్,మేకల గణేష్,బానోత్ వీరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

## దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

## వెల్దండ మండల బిజెపి అధ్యక్షుడు యాదగిరి

వెల్దండ,నవంబర్,05(జనసముద్రం న్యూస్)



భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి డిమాండ్ చేశారు.మంగళవారం యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు అనంతరం యాదగిరి మాట్లాడుతూ,గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి వేరుశనగ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.. అందుకు గాను వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాల్లో రైతుల పండించిన పంటలు నష్టపోయిన తీరును గుర్తించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పత్తి వేరుశనగ, పంటలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 30 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..అదేవిధంగా భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో చాలా చెట్లు విరిగిపడ్డాయని రోడ్లు ,వంతెనలు తెగిపోయాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని కురుమిద్దె యాదగిరి డిమాండ్ చేశారు,కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవి,విష్ణు గౌడ్,సింగర్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు జూలూరు బాలస్వామి,చక్రవర్తి గౌడ్,శ్రీశైలం, వెంకటేష్,కొండల్,పరమేష్,పెద్దయ్య,శ్రీకాంత్,జైన్నయ్య,కృష్ణయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు

# విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యం చామనపల్లి పాఠశాలలో స్వచ్ఛ నీటి ప్లాంట్ ప్రారంభం.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 04




స్విట్జర్లాండ్‌కు చెందిన ఎఫ్డిఎంఎఫ్ సంస్థ సౌజన్యంతో, విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చామనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్.ఓ. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి కోసం ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు బుర్ర నాగరాజు, శ్రీనివాస్, రమాదేవి తదితరులు జమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**జన సముద్రం న్యూస్, కోహెడ నవంబర్ 4: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి నిర్వహించారు.అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులందరితో కలిసి కొత్త బట్టల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో 90 శాతం చెట్లు తొలగింపు పూర్తి, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడం అన్ని జాగ్రత్తలు తీసుకుని తొలగించాలని ఆదేశించారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ బి టి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలని సూచించారు. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్న పెట నుండి కొత్తకొండ రోడ్ పనులు మరియు ఇతర భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ



భవనాలు హుస్నాబాద్ మండలం లో కూచనపల్లి, మడత అక్కన్న పెట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు డిసెంబర్ చివరకల్ల నిర్మాణం పూర్తి చెయ్యాలని కోరారు. గాంధీ నగర్, పొట్లపల్లి, బల్లునాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంట తండా, పెద్ద తండా, దుబ్బ తండాబత్తుని వాణి పల్లి భూమి కొరత భూమి కొరత భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీ పి భవనం వేరొక స్థలం గూర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్ లు జనవరి లోపు పూర్తి అయ్యేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ కింద




చేపట్టిన పనులు, పి ఎచ్ సి, సబ్సెంటర్ భవన నిర్మాణాలు మరియు పి ఎచ్ సి, సబ్సెంటర్ మేజర్ మైనర్ రిపేర్లు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తి చెయ్యాలని సూచించారు.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ ఉపకేంద్ర పనులు పురోగతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నాయి కావున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.

# అమర.వీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4**

మహాబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నవంబర్1నుండి9వరకు అమర వీరుల సంస్మరణ సభలు జరుపండి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బయ్యారం మండలం గురిమెళ్ళ గ్రామంలో గల బట్టు అంజన్న(సురేషన్న) సైదులన్న స్మారక స్థూపంపై పార్టీ గ్రామ కార్యదర్శి తోలెం నర్సన్న జెండా ఆవిష్కరించి అమరవీరుల సంస్మరణ సభ జరుపడం జరిగింది.అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ ) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు )రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.. మదార్ పాల్గొని మాట్లాడుతు భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టు విప్లవ కారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం,ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా



అర్పించారని అన్నారు.నవంబర్ నెలలోనే కమ్యూనిస్టు విప్లవ కారులైన అగ్రశ్రేణి నాయకులు,కార్యకర్తలు అమరులైనారని అన్నారు.మార్క్సిజం.లెనినిజం. మావో ఆలోచనా విధానాన్ని మార్గ దర్శకంగా తీసుకొని నక్సల్బరి,శ్రీకాకుళ రైతాంగ పోరాటాలు ముందుకు వచ్చాయని,ఈపోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునాదులు వేశారని,ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతోమంది విప్లవ కారులను నిర్దాక్షిణ్యంగా,క్రూరంగా కాల్చి చంపిందని అన్నారు.విప్లవ కారుల నాయకత్వంలో పది లక్షల ఎకరాలకు పైగా పొడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు విప్లవ కారులకు ఉందన్నారు అమర వీరులను స్మరించుకుంటు సంస్మరణ సభలు జరుపు కోవడం అంటే వారి త్యాగాలను,ఆశయాలను ముందుకు తీసుకు వెల్లడం.అమర వీరులను స్మరించుకుంటూ ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని వారు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 1నుండి9వరకు గ్రామ, గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని పార్టీ శ్రేణులకు ,ప్రజలకు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల మండల, జిల్లా నాయకులు తోలెం. కార్తీక్. నవీన్. సమ్మయ్య. వీరన్న. భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల డిస్పోజల్ లోసర్వే అధికారుల పాత్ర కీలకం

**-జిల్లా కలెక్టర్ హైమావతి**

**జన సముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 4: ( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా, మండల సర్వే ల్యాండ్ శాఖ సంబంధించిన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూ భారతీ అప్లికేషన్లు డిస్పోజల్ లో సర్వే అధికారుల పాత్ర కీలకం అని తెలిపారు. ఎఫ్ లైన్ పిటిషన్, ఆపిల్స్, డి మార్కెటింగ్ లు, ప్రజావాణి అప్లికేషన్స్ డిస్పోసెల్ ప్రక్రియ గూర్చి ఆరా తీసి గత కొంత




కాలంగా పెండింగ్ పిటిషన్లు ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి యుద్ధ ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి నెల మండల సర్వేయర్ లు ఆయా తహసిల్దార్ కి టూర్ డైరీ లు సమర్పించాలనీ తెలిపారు. టిజిఐఐసి వాళ్లకు అందించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్ డిస్పోసెల్ చేయాలి. గతంలోని జిల్లాకు సంబంధించిన సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్రపరచుకోవాలనీ సర్వేల్యాండ్ ఏడి వినయ్ కుమార్ ను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్స్ ఫీల్డ్ వెరిఫై చేసి డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్ లను ఫీల్డ్ విసిట్ చేయించాలని మండల సర్వే అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. సర్వే శాఖపైన ఉన్న అపోహలు అన్ని తొలగిస్తూ శ్రద్ధగా ప్రతి అధికారి విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని సర్వే శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిసెంబర్ లోపు డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు.

# హైకోర్టు తీర్పును గుర్తుచేసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

- **ప్రవేట్ పాఠశాలలో ఆర్టిఐ పరిధిలోకి రావు**
- **ఆర్టిఐ పేరుతో వేధింపులు వద్దు**
- **వాడుప్స ప్రతినిధులు నడిపెల్లి సుధీర్ కుమార్, కార్తీక్ రావు రాజన్న**

**జనసముద్రం న్యూస్ 05 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి పలువురు పౌరులు దాఖలు చేసిన ఆర్టిఐ దరఖాస్తులు అప్పిలు నేపథ్యంలో ట్రస్మా నేతృత్వంలో హనుమకొండ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఎల్కతుర్తి మండల ప్రతినిధులు



మండల విద్యాధికారీకి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు లాభాపేక్ష లేకుండా నిర్వహించబడుతున్నాయని గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలను స్థాపించడం మౌలిక వసతులు అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తామని ప్రభుత్వా నిబంధనల మేరకు అన్ని అర్హతలు నెరవేర్చుతున్నామని తెలిపారు ఇప్పటికే విద్యార్థుల సంఖ్య ఫీజు వివరాలు యూ డైస్ డేటా ఎంట్రీ లో పొందు పరిచామన్నారు అదేవిధంగా 3,11,2025 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్ 25772/2014 లో ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ఆర్టిఐ చట్ట పరిధిలోకి రావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి రాజన్న శివ సుధీర్ కుమార్ రాఘవచారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి

**, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 4:**

చేవెళ్ల వద్దఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది ప్రయాణికులు మృతి చెందిన విషయంలో మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలో మృతులకు కొవ్వొత్తులతో ఇవ్వాలి అర్పించి రెండు నిమిషాలు పాటించారు, కార్యక్రమానికి హాజరైన భీమారం ఎస్సై. కె. శ్వేత మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అనేక ప్రమాదాలు



చోటు చేసుకుంటున్నాయని ఈ మధ్యకాలంలో ఆంధ్ర ప్రాంతంలో బస్సు లో మంటలు చెలరేగి సుమారుగా 19 మంది చనిపోవడం జరిగిందని అది జరిగిన కొద్ది రోజుల్లోనే చేవెళ్ల దగ్గర ఆర్టీసీ బస్సు ను, కంకర నోట్ తో వెళ్తున్న లారీ ఢీకొనడం తో సుమారుగా 25 మంది చనిపోవడం చాలా బాధాకరమని, అలాగే ద్విచక్ర వాహనదారు లు హెల్మెట్ ను తప్పకుండా వినియోగించాలని మద్యం తాగి వాహనాలను నడపవద్దని అన్నారు, ఈ కార్యక్రమంలో కొక్కుల నరేష్, మల్లేష్, సత్యనారాయణ, సిరిపురం మధుకర్, కోట శ్రీరాములు, పోలీస్ సిబ్బంది కిరణ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు

# గొడవలు వద్దు - రాజి గొడవలు ముద్దు”

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4**

మహబూబాబాద్ జిల్లా లో మెగా స్పెషల్ లోక్ అదాలత్ వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయి కానీ “ఇంతటితో కలిసిపోదాం” అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే ముగుస్తాయి. వివాదాలా? లేక రాజీలా?మీరే నిర్ణయించుకోండి ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలోతేదీ: 04-11-2025 నుండి 15-11-2025 వరకు మహబూబాబాద్ కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్” నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా మీపై కానీ, మీకు తెలిసిన వారిపై కానీ ఉన్న వివాదాస్పద కేసులను కోర్టుకు హాజరై రాజీ (కాంప్రమైజ్) చేసుకుంటే, ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయబడతాయి.రాజీ చేయదగిన కేసులు:యాక్సిడెంట్ కేసులుకొట్టుకున్న (మార్పిడి గొడవల) కేసులుచీటింగ్ కేసులు వివాహ



బంధానికి సంబంధించిన కేసులుచిన్నచిన్న దొంగతనం కేసులుఇతర రాజీ చేయదగిన కేసులు మొదలైనవిఈ మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించుకొని కొత్త జీవితానికి శ్రీకారం చుట్టవచ్చు.కాబట్టి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.ఫిర్యాదుదారుడు మరియు నిందితుడు (ఇంజరీ అయిన వారు) ఇద్దరూ తమ ఆధార్ కార్డు తీసుకుని మహబూబాబాద్ కోర్టుకు హాజరు కావలసిందిగా కోరడమైనది.పూర్తి సమాచారం కోసం మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరు. ప్రజలందరూ ఈ మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రయోజనం పొందగలరని జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐపిఎస్ తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

## భీమారం ఎస్ ఐ కే. శ్వేత

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 :**

మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మంగళవారం రోజున భీమారం ఎస్ ఐ కే. శ్వేత ఆటో డ్రైవర్లకు, ట్రాలీ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు, భీమారం ఎస్ఐ కె. శ్వేత మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో



ఉంచుకోవాలని ,మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆటో, ట్రాలీ డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, భీమారం మండలం ఆటో డ్రైవర్లు, ట్రాలీ డ్రైవర్లకు,యువకులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెట్టిన అక్రమ కేసులను రేవంత్ రెడ్డి ఎత్తివేయాలి

## పెరుగు కుమార్ విజ్ఞప్తి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో హిస్టారీతిన రోడ్ల మీదికి వచ్చి ప్రజల కోసం ఉద్యమం చేసిన వామపక్ష నేతలపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు పెట్టారని మానుకోట జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రంలో వామపక్ష నేతలపై




అక్రమంగా కేసులు పెట్టించారని తెలిపారు ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి అక్రమంగా కేసీఆర్ పెట్టిన అక్రమ కేసులన్నీటిని ఎత్తివేసే విధంగా చొరవ చూపాలని తెలిపారు

కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు సామ పాపయ్య పోచారం కృష్ణ కోర్టుకు హాజరైనారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,నవంబర్, 05.2025

# ముగ్గురు రోగుల వైద్య చికిత్సకు ఎల్ఓసిలు అందజేసిన యార్లగడ్డ



**గన్నవరం : నియోజకవర్గ ఇన్చార్జ్ జనసముద్రం ప్రతినిధి సురేష్**

కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్వోసీలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వాటిని రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన చేవెళ్ల వెంకటరమణ కుమారుని వైద్య చికిత్సకు రూ.3.5 లక్షలు, బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన వెలగపల్లి స్వరూపకు రూ. 50వేలు, ఉంగుటూరు గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మికి రూ. 2.50లక్షలు ఎమ్మెల్యే వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని ( ఎల్.ఓ.సి )మంజూరు చేశారు.

ఈ మేరకు సోమవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎల్.వో.సిలను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, నభిగాని కొండ, అద్దేపల్లి సాంబు, కొంగన రవి తదితరులు పాల్గొన్నారు.

# దైద అమరలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న శివారెడ్డి





**జనసముద్రంన్యూస్,గురజాల, నవంబర్ 4:**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం దైద శ్రీ అమరలింగేశ్వర స్వామిని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి కార్తీకమాసం సందర్భంగా మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గుడివాడలో ఘనంగా జరిగిన సకలమాలదారుల మొదటి మంగళవారం భిక్షా కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.04.**

గుడివాడలోని బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో

హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ మాలాదారులకు, సాంబశివ మాలాదారులకు, అయ్యప్ప స్వామి సకల మాలాదారులకు దేవస్థానం వచ్చు భక్తులకు ఈరోజు నుండి భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ మంగళవారం వచ్చు స్వాములకు మరియు భక్తులకు బిక్ష దాతలు శ్రీ కూరాకుల వెంకటనాగేశ్వరరావు అలాగే ఈ కార్తీకమాసంలో వచ్చేటటువంటి ప్రతి మంగళవారం ఇక్కడ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానర్చకులు విజయ్,వీరబాబు,సుబ్రహ్మణ్యం,ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం మరియు ఇతర భక్త బృందం వారు పాల్గొన్నారు.

# మాచర్ల లో ఘనంగాజాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ ,మాచర్ల ,నవంబర్ 4.**

ఉక్కుమనిషిసర్దార్ వల్లభభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణంలో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమంనీ అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ విద్యార్థులతో కలిసి బస్టాండ్ సెంటర్ వద్ద జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు.

**సీఐ వెంకటరమణ మాట్లాడుతూ**

నా దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడడానికి నాకు నేనుగా అంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఇదే సందేశాన్ని నా తోటి దేశస్థులతో పంచుకుని, వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను," అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై అనంత కృష్ణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 20వ రోజు అన్నదానం సందర్భంగా సబ్బేళ్ళ పెద్ద చిన్నారెడ్డి శ్రీమతి నాగమణి దంపతులచే స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్ 04:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 20వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా సబ్బేళ్ళ పెద్ద చిన్నారెడ్డి శ్రీమతి నాగమణి దంపతులు వారి కుమారుడు వెంకటరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు వారి మనవడు చిన్నారెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# మంత్రిమండిపల్లిరాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 4:**

ఒంటిమిట్ట మండలంలోని సమస్యలను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన టిడిపి నాయకులు కొమర వెంకట నరసయ్య మంత్రి సమస్యలు సంబంధించిన అధికారులకు ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు పామూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య, మండల యువ నాయకులు కుడుముల వినోద్ కుమార్, జలగం బాలకృష్ణ,దున్నూతల రఘు రామ్ రెడ్డి, పత్తి కృష్ణయ్య, కృష్ణారెడ్డి, నాగార్జున, బాల మునయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి.. స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ

**గన్నవరం, నవంబర్ 04 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు గన్నవరం, ఉంగుటూరు మండలాల స్థాయిలో ఈరోజు గన్నవరం స్రవంతి హై స్కూల్ నందు జరిగాయి. ఈ సంబరాలలో ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలల నుండి 17 టీమ్ లు పాల్గొన్నాయని జన విజ్ఞాన వేదిక చెకుముఖి జిల్లా కన్వీనర్ షేక్ ఇమామ్ తెలియజేశారు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపల్ కే రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులుప్రశ్నించేతత్వాన్నిఅలవాటు చేసుకోవాలని ,సైన్స్ పట్ల అభిరుచి పెంచుకోవాలని,రుజువు చేసిన విషయాలనుమాత్రమేవిశ్వసించాలనితెలియచేశారు. చెకుముకి కన్వీనర్ షేక్ ఇమామ్ మాట్లాడుతూ

ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థిని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలగజేయడానికి ఇటువంటి సైన్స్ సంబరాలుఎంతోఉపయోగపడతాయనిపేర్కొన్నారు. అనంతరం స్రవంతి హై స్కూల్ సహకారంతో

విజేతలకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





**విజేతల వివరాలు.**

గన్నవరం మండలం.
ప్రభుత్వ పాఠశాలల విభాగం
ప్రథమ స్థానం
జిల్లా పరిషత్ హై స్కూల్ ముస్తాబాద.
. ద్వితీయ స్థానం
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గన్నవరం.
తృతీయ స్థానం
జిల్లా పరిషత్ హై స్కూల్ ముస్తాబాద.
ప్రైవేటు పాఠశాలల విభాగం.
ప్రథమ స్థానం
స్రవంతి హై స్కూల్ గన్నవరం
ద్వితీయ స్థానం
స్రవంతి హై స్కూల్ గన్నవరం
తృతీయ స్థానం
నవభారత్ హై స్కూల్ ముస్తాబాద.
ఉంగుటూరు మండలం.
ప్రభుత్వ పాఠశాలలు విభాగం
ప్రథమ స్థానం
జిల్లా పరిషత్ హై స్కూల్ ఉంగుటూరు.
ప్రైవేటు పాఠశాల విభాగం.
ప్రథమ స్థానం
జయరాం విజ్ఞాన్ విహార్ స్కూల్ ఉంగుటూరు
ద్వితీయ స్థానం
శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ పెద్ద అవుటపల్లి.
తృతీయ స్థానం
శ్రీ సాయి శ్రీనివాస హై స్కూల్ పెద అవుటుపల్లి.

# మహా జనసభ సమావేశం.



**జనసముద్రం న్యూస్ నవంబర్ 4**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఏలూరులో మంగళవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహాజన సభ సమావేశం ఆప్కాబ్ చైర్మన్ మరియు డి సి సి బి చైర్మన్ గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సహకార సంఘాల చైర్మన్లు త్రిసభ్య కమిటీ సభ్యులు, డిసి సి బి సి ఇ ఓ, డి సి ఓ, డి ఆర్ ఉపాల్గొన్నారు.

ఈ సంధర్భంగా సహకాబాంకు సి ఇ ఓ సింహాచలం బ్యాంక్ ప్రగతిని వివరించారు.

సహకార సంఘ పరిధిలో గల సమస్యలను ఆయా సహకార సంఘాల చైర్మన్లు ప్రసావించారు.

ముఖ్యంగా డి పాం పట్టాలకు రుణ సౌకర్యం కల్పించాలని, 30 సంవత్సరాల లింక్ డాక్యుమెంట్లు కాకుండా 13 సంవత్సరాల లింక్ డాక్యుమెంట్లకు అనుమతి ఇవ్వాలని, కొన్ని బాంకులలో సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్నామని, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గోడౌన్లు ఉపయోగం లేకుండా పోయాయని, అవి నెల నెల ఇన్స్టాల్ మెంట్లు మరియు వడ్డీ సహకార సంఘాలకు భారంగా మారిందని, కొన్ని సహకార సంఘాలు శిధిలావస్తలో ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సహకార సంఘాలు కుదేలయ్యాయని, కొన్ని తేరుకోలేని అప్పుల ఊబిలో కూరుకు పోయాయని అన్నారు. చాలమంది నూతనంగా ఎన్నికై ఉన్నాము అందరికి సంఘాలపై అవగాహన కల్పించాలని సభ్యులు కోరారు.డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్లు ప్రతిరోజు కనీసం 3 గంటలు బ్యాంకులో గడపాలని, మీరు సంతకం చేసే ప్రతి చెక్కు మీద మీకు అవగాహన ఉండాలని, కాష్ బుక్ బాలన్స్ లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ

సభ్యులు చెప్పిన సూచనలు సమస్యలు అన్ని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా డి సి సి బి బ్యాంకులకు అనుగుణంగాపరిష్కరించడానికి కృషీ చేస్తామన్నారు. గతంలో ఉమ్మడి గోదావరి జిల్లాల కేంద్ర సహకార బ్యాంకులు రాష్ట్రంలో నే మోడల్ బ్యాంకులుగా ఉండేవని నేడు అవి కొన్ని ఆనాలోచిత కారణాలతో వెనుకబడ్డయన్నారు. చాల మంది సభ్యులు చెప్పినట్లు షేర్ ధనం వలన బ్యాంకు పరపతి పెరిగి అప్పు పుడుతుందని అలా లేకపోతే సహకార వ్యవస్త దెబ్బతింటుందని అయినా ఈ సమస్యను ఆప్కాబ్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. సహకార సంఘాలలో కూడా బంగారం వస్తువులపై రుణ సౌకర్యం అతి తక్కువ వడ్డీకి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. సహకార నూతన పాలక వర్గాలు నూతన వ్యాపార పద్దతులను అవలంభిచి సహకార సంఘాలను లాభాల బాట పట్టించాలని, సహకార సంఘాలు బాగుంటేనే కేంద్ర సహకార బ్యాంకు తద్వారా ఆప్కాబ్ బ్యాంకు బాగుంటాయన్నారు. గతంలో కన్నా ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. గోడౌన్ల సమస్యలను చర్చించి పరిష్కారానికి కృషీ చేస్తామన్నారు. సభ్యుల కోరిక మేరకు జిల్లాలో సహకార సంఘాల సభ్యులకు విడతల వారీగా హైదరాబాద్ లో గల ఉమ్మడి సి టి ఐ లో శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పడుతున్న ఇబ్బందులు సొసైటీలు అభివృద్ధికి కావలసిన సూచనలు సలహాలు తెలిపారు.

# టిడిపి నాయకులూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి.

**- మీరు చేసిన అభివృద్ధి నిరూపించే దమ్ముందా?.**
**- వైసిపి మండల కన్వీనర్స్ దోమకాల.వెంకటేశ్వర్లు.**

**జనసముద్రం న్యూస్,నవంబర్ 4.పుల్లల చెరువు**

ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ను విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదని,వారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని వైసిపి మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు హెచ్చరించారు.సోమవారం టిడిపి మండల కన్వీనర్ పోట్ల.గోవిందు విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ ను విమర్శలనువైసిపినాయకులుఖండించారు.

మంగళవారం వైసిపి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను గాలోడు,గాలికి తిరుగుతాడాని అనడం టిడిపి కన్వీనర్ గోవిందు తెలివితక్కువ తనానికి నిదర్శనమన్నారు.కన్వీనర్ పదవి పొందగానే తానేదోముఖ్యమంత్రిపీఠంఎక్కినట్లుభ్రమచెందుతున్నాడన్నారు.మద్యం డబ్బుతో ఎమ్మెల్యే చంద్రశేఖర్



గెలిచాడని అనడం కన్వీనర్ గోవిందు అవివేకానికి నిదర్శనమన్నారు.మద్యం,ఇసుక,బియ్యం లాంటి అక్రమసంపాదనతోఎన్నికలలోనిలబడిఓడిపోవటంతో టిడిపినాయకులుమతి భ్ర మించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.ఎమ్మెల్యే చంద్రశేఖర్ తాను గెలిచిన నాటినుండి నియోజకవర్గం లో తిరుగుతూ ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తు వాటిని పరిష్కరిస్తున్నాడన్నారు.కానీ టిడిపి ఇంచార్జ్ఏరిక్షన్ బాబు ప్రజాసమస్యలు పట్టించుకోకుండా తిరుగుతున్నాడన్నారు.ఎమ్మెల్యే తాటిపర్తి ని విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదన్నారు.వైసిపి ప్రభుత్వం లో మండలం లో అభివృద్ధి జరిగిందని రంగణపాలెం వద్ద నిర్మించే 220 కెవి విద్యుత్ షబ్ స్టేషన్ వైసిపి హయాంలోనే మంజూరైందన్నారు.మద్యం,బియ్యం,ఇసుక ల అక్రమ సంపాదనలో టిడిపి నాయకులు మునిగి తెలుతున్నారని ఆయన విమర్శించారు. ఐటి వరం పంచాయతీలోతుఫానుతోదెబ్బతిన్న పంటలను, కూలిన మిద్దె బాధితులను పరామర్శించని

టిడిపి.కన్వీనర్ ఎమ్మెల్యే ను విమర్శించడం సిగ్గు చేట న్నారు.అధికారంలో కొచ్చి 18 నెలలయినా ఎలాంటి అభివృద్ధిగాని ప్రజల కందించిన సంక్షేమ పథకాలులేవని,టిడిపినాయకులు పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలో.కొచ్చిన తర్వాత మీరు చేసిన అభివృద్ధి నిరూపించే దమ్ము ఉండాలని ఆయన సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల.రాములు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట.జానకీరఘు, లింగంగుంట్ల.ప్రసాద్,కుడుముల.కాశయ్య, శరన్ రెడ్డి,కంచర్ల.ఏడుకొండలు,కంచర్ల దినేష్,దూదేకుల. ఖాసీం వలి,వేముల.రమణమ్మ పాల్గొన్నారు.

# ఆగ్రహించిన తాండూర్

**- తాండూర్ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో రోడ్లు బాగు చేయాలంటూ నిరసన**
**- నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
**తాండూరు (నవంబర్ 5 )**

వికారాబాద్ జిల్లాలో తాండూరు నియోజకవర్గ ప్రజలు ఆగ్రహించారు.అధ్వానంగా మారిన రోడ్లను బాగా చేయాలంటూ తాండూరు ప్రజలు ఈరోజు విలియమూన్ చౌరస్తాలో తాండూరు డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన భాదిత కుటుంబ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు.

పార్టిలకతీతంగా వివిధ పార్టీల నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు,పెద్ద ఎత్తున తరాలి వచ్చి రోడ్డుపై బైటాయించి భాదిత కుటుంబాలకు న్యాయం చేయలంటూ నినాదాలు చేసారు.రోడ్డుకు అన్నీ వైపులా రాకపోకలు స్తంభింపజేసారు.

తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నిరసన వద్దకు చేరుకొని మద్దత్తు తేలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తాండూర్ హైదరాబాద్ రోడ్ ను బాగు చేయలని డిమాండ్ చేసారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భాదిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం నిర్లక్ష్యమ్ వల్ల పెద ప్రజలప్రాణాలుగాల్లోకలుస్తున్నాయని మండిపడ్డారు. జోరు వర్షం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండ నిరసన తెలియజేశారు.అనంతరం తాండూరు తహాశీల్దార్ తారాసింగ్ కు వినతి పత్రం అందజేసారు.



# ప్రపంచాన్ని మార్చే ఆయుధం ఒక్కటే చదువు

**-మన భవిష్యత్తును మనం తీర్చిదిద్దుకునే అవకాశం చదువుతోనే సాధ్యం.**

**-నాల్గవ దినం కొనసాగుతున్న జాతీయ సేవా పథకం .**



**కుందుర్పి, నవంబర్, 4, జన సముద్రం న్యూస్:**

ప్రపంచాన్ని మార్చే ఆయుధం ఏదైనా ఉంది అంటే, అది కేవలం చదువు ఒక్కటేనని , ఆ దిశగా మీరు ముందుకు పయనించాలని , విద్యార్థులుకు , విద్యార్థుల తల్లిదండ్రులకు జాతీయ సేవా పథకం, ఎన్ఎస్ఎస్, పివో, మణికంఠ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో కుందుర్పిలోని ఋషి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

ఈ కార్యక్రమంను మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు కొనసాగిన విషయం పాఠకులకు తెలిసింది .

ఈ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందని ఎన్, ఎస్, ఎస్, పి ఓ, తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్పిఓ మాట్లాడుతూ. సమాజంలో మన మనం తీర్చిదిద్దుకొనే అవకాశం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక్క చదువుతోనే సాధ్యమన్నారు.

తద్వారా గ్రామాలలో ప్రతి ఒక్కరి విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా చదివించాలని ఆయన కోరారు . గ్రామంలో జీఎస్టీ 2.0 ప్రాముఖ్యత నిశితంగా వివరించి ప్రజలకు చైతన్యపరిచారు.

అదేవిధంగా విద్య ఒక్క ప్రాముఖ్యత వివరించి వారిని జనజాగృతి కల్పించారు. అనంతరం ప్రతి ఇంటింటా సర్వే చేసి జీఎస్టీ, విద్య పైన వివరించినట్టు అవగాహన కల్పించిమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాలింటరు విద్యార్థులు, ఆపాఠశాల, ఉపాధ్యాయులు, ఆ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్టెన్సివ్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుంటే భవిష్యత్తు, జీవితం పూలబాటగా ఉంటుంది : ఐ. శ్రీనివాసరావు






**జనసముద్రం న్యూస్, గురజాల, నవంబర్ 4**

ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పల్నాడు జిల్లా గురజాల వారి ఆధ్వర్యంలో ఒకేషనల్ సబ్జెక్టులు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఆటోమోటివ్ సబ్జెక్టుల ఇన్స్ట్రక్టర్లు వి.కిషోర్ బాబు, సిహెచ్. శివరామకృష్ణ ఇండస్ట్రియల్ ప్రోగ్రామ్ జరిగిందని తెలియజేశారు. ఈ ప్రోగ్రాంలో మా పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, వారి సబ్జెక్టులలో సందేహాలను నివృత్తిచేసుకొని,ప్రాక్టికల్ గా ఆపరేటర్లు చూపించినటువంటి దృశ్యాలను ఆసక్తిగా చూసి, చెప్పిన విషయాలను నోట్ బుక్ లో రాసుకొని ప్రాక్టీస్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుంటే, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,భవిష్యత్తుజీవితం పూలబాటగా ఉంటుందని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసులు మరియు కె.వి.ఎన్.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ నందు జరిగిన (ఆటోమొబైల్ ఇంజనీరింగ్) వృత్తి పరమైన కోర్సు ప్రిన్సిపాల్ వి.ఉషశ్రీ ఆదేశాలతో ప్రారంభించిన ట్రైనర్ భాస్కర్ రాజు







**జనసముద్రంన్యూస్, నవంబర్ 4 :**

పల్నాడు జిల్లా గురజాల మండల కేంద్రంలోనీ ఏపీ మోడల్ స్కూల్ నందు ఆటోమోటివ్ (ఆటో మొబైల్ ఇంజనీరింగ్) వృత్తి పరమైన శిక్షణ కోర్సు ప్రిన్సిపాల్ వి.ఉషశ్రీ ఆదేశాలతో వొకేషనల్ ట్రైనర్ కొరటా భాస్కర రాజు (ఆటోమొబైల్ ఇంజనీరింగ్ ) ప్రారంభించారు.

ఈ సందర్భంగా మారుతి సుజుకి షోరూంను పూర్తిగా విజిట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లెవెల్ టు స్టూడెంట్స్, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 4**

రాయచోటి టౌన్ మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను రద్దు చేస్తామని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. మంగళవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాలన్న ఉద్దేశంతో ప్రజల భద్రత కోసం అన్నమయ్య జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని దీని ద్వారా వారి ప్రాణాలకు కాకుండా ఇతరుల ప్రాణాలకు రక్షణ లేకుండా ఉంటుందని అన్నారు. ఇలా మైనార్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన కేసు నమోదు చేయడంతో పాటు వారికి ఉన్న లైసెన్స్ లను కూడా రద్దు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్ల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో రోడ్డు భద్రతను కాపాడడానికి పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర స్థాయి లో మూడవ స్థానం సాధించిన రాకేష్ రణధీర్ యాదవ్ కి ఘన సత్కారం

**- ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల పట్టణ అర్బన్ సిఐ తురకా వెంకటరమణ**

**- కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ వై. వెంకటరామయ్య ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభ**




**జనసముద్రంన్యూస్, నవంబర్ 4**
**పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని మంగళగిరి నియోజకవర్గం, రేవేంద్రపాడు గ్రామంలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 79 కిలోల విభాగంలో తృతీయ స్థానం సాధించి మాచర్ల పట్టణానికి, కృష్ణవేణి కళాశాలకు రాకేష్ రణధీర్ యాదవ్ గౌరవం తెచ్చాడు. గత నెల(అక్టోబర్) 24, 25, 26 తేదీల్లో జరిగిన పోటీలలో రాకేష్ అద్భుత ప్రతిభ కనపర్చాడు.

ఈ విజయాన్ని పురస్కరించుకొని కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకటరామయ్య ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల అర్బన్ సిఐ టి. వెంకటరమణ హాజరై రాకేష్ రణధీర్‌ను సన్మానించారు.

ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకుని, మంచి ఉద్యోగాలు సాధించి సమాజంలో గౌరవ స్థానం సంపాదించాలి. రాకేష్ రణధీర్ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి “రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం అభినందనీయం,” అన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కష్టపడిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తాం మంత్రి మండపల్లి టిడిపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 4**

అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశ అనంతరం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గ టిడిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోడ్లు రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ,రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి...

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని బలోపేతం చేసి ప్రతి ఒక్కరికి న్యాయంజరిగేలా చూస్తాను..ఇంచార్జ్ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యకర్తల కోసం పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు..

ఈకార్యక్రమంలోరాజంపేటఇంచార్జ్ జగన్మోహన్రాజు, డీసీఎంఎస్ చైర్మన్ మరియు తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరుబాషా,బోనమల ఖాదరలి, రాయచోటి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం

**జనసముద్రం న్యూస్,నవంబర్ 4**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు మంగళవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండపం ఆవరణలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. 41 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికినగదురూపేణ 4,22,31,799/- రూపాయలు బంగారం 569 గ్రాములు, వెండి 7 కేజీల 708 గ్రాములు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కానుకలుగా వచ్చాయన్నారు. అలాగే పాత 500 /- రూపాయలు నోట్లు 30 , 2000 రూపాయలు నోట్లు 3, పలు విదేశీ కరెన్సీలు వచ్చాయి .ఈవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఏఈఓ లు,సూపరింటెండెంట్ ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు తదితరులున్నారు.

**హుండీలో వచ్చిన టాయ్ కరెన్సీ**

శ్రీవారి హుండీల నగదు లెక్కింపులో టాయ్ కరెన్సీ లభించింది. నిజమైన కరెన్సీని పోలినట్లు ఉన్న 500 రూపాయల నోట్లపై సీరియల్ నెంబర్ అన్ని సున్నాలే ఉన్నాయి అలాగే ఫుల్ ఆఫ్ ఫన్ అని రాసి ఉంది దాంతో అధికారులు వాటిని నిర్ధారించి పక్కన పెట్టారు .గుర్తుతెలియని భక్తుడు వీటిని హుండీలో వేసినట్లు సిబ్బంది తెలిపారు.

500 రూపాయల నోట్లు కట్ట వేశారు. వీటి విలువ 50 వేల రూపాయలు అని అధికారులు తెలిపారు.



**హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.**



**500 రూపాయల నోట్లు కట్టటాయ్ నోట్లు గుర్తించినవి.**

# రైతులకు భరోసాలో విఫలమైన ఇన్సూరెన్స్ కంపెనీలు :- న్యాయవాది జే.కిరణ్ కుమార్




**జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 4:**
**(కోహెడ ప్రసాదరావు)**

విపత్తులు సంబంధించినప్పుడు రైతులకు భరోసా కల్పించడంలో దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలు పూర్తిగా విఫలమయ్యాయి అని న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం కోహెడ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన కిరణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతి సీజనల్ క్రాఫ్ కి రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకునే విధంగా ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. విపత్తుల సంబంధించినప్పుడు బీమా ఉంటే ఇన్సూరెన్స్ ద్వారా రైతుకు ఆర్థిక చేకూర్పు దక్కుతుందని తద్వారా విపత్కర పరిస్థితిలో ఆర్థిక ఇబ్బందులు ఉండి బయటపడవచ్చు అని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రైతులు తమ పంటకు సంబంధించిబీమాచేసుకోకవిపత్తు సంభవించినప్పుడు ఆర్థికంగా చితికి పోతున్నారు అని అన్నారు.

తప్పనిసరిగా పంట నమోదు చేసుకో కంపెనీలు రైతులకు తోడ్పాటు అందించాలని అన్నారు. మ్యాచ్ర్ వచ్చిన ధాన్యాన్ని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి. పంట మునిగి నష్టం జరిగిన రైతులకు ఎకరా పదివేల నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కంది సత్యనారాయణ రెడ్డి రైతులు కంది సత్యనారాయణ రెడ్డి తోట రాజు సకినాల మల్లేశం ద్యాం తిరుపతి రాజిరెడ్డి మాదాస్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందజేసిన యూత్ ఫర్ సేవా

**జనసముద్రం న్యూస్ నవంబర్ 04: డిండి :-**

కేంద్ర ప్రభుత్వం ఎమ్మెచ్ఆర్డి స్కీం కింద విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ లో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కొరకు అప్లై చేసుకున్న 22 మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వారి ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష మెటీరియల్ ను అందజేసే కార్యక్రమాన్ని మంగళవారం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిండి తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని మెరిట్‌టెస్టులో ఉత్తీర్ణులై,మండలానికి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 8వ తరగతి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు అప్లై చేసుకుని,అర్హత సాధించిన విద్యార్థులు మాత్రమే 9వ తరగతి నుండి ఇంటర్‌సెకండియర్‌వరకు నెలకు1000 రూపాయల చొప్పునస్కాలర్షిప్ పొందుతారని తెలియజేశారు. ప్రతి ఒక్కవిద్యార్థి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకుఅందించేప్రోత్సాహకాలనుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక కృష్ణ,రిటైర్డ్ ఎంపీడీవో తాడిశెట్టి సుదర్శన్,యూత్ ఫర్ సేవా సభ్యులు కడారి శ్రీశైలం,గాయాలరాఘవేందర్, జడ్పీహెచ్ఎస్,ఆదర్శ పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,నవంబర్, 05.2025

# కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ చెరుకూరి కీర్తి ని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించి అభివృద్ధి పనులను త్వరగా మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేసి నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు .

# విజయవాడ లో బీసీ మంత్రి సవితమ్మ తో సమావేశమైన ఈశ్వరరావు, దుర్గారావు, వడ్డెర కులస్తులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 4 :**
విజయవాడ లోని గొల్లపూడి బీసీ భవనంలో బీసీ మంత్రి సవితమ్మ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు వడ్డెర కులస్తులు అందరూ కలిసి మంగళవారం సమావేశమయ్యారు.
ఈ సమావేశంలో వారు వడ్డెర కులానికి సంబంధించిన విషయాలు గురించి, వడ్డెర కులస్తులు అందరూ వెనుకబడి ఉండటానికి గల కారణాలని, వారిని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో అనే అంశాలపై చర్చించడం జరిగింది.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా చంద్రబోస్ సుచిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నేడు మహా అన్నదానం ఏర్పాటు



**జనసముద్రంన్యూస్ , పల్నాడు జిల్లా,నూజెండ్ల , నవంబర్ 4 :**
కార్తీక పౌర్ణమి సందర్భంగా కొండ గురునాథ స్వామి సన్నిధి లో కాపు అన్నదాన సత్రం నందు చంద్రబోస్ సుచిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో కాపు అన్నదాన సత్ర వ్యవస్థాపకులు ఘనసాల లక్ష్మీ సత్యనారాయణ నేతృత్వంలో అయ్యప్ప సర్వ దీక్షా స్వాములతో పాటుగా, దేవస్థానానికి వచ్చిన భక్తులకు మరియు రవ్వవరం, రాముడుపాలెం పరిసర ప్రాంత వాసులకు 600 మందికి నేడు (బుధవారం) మహా అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబోస్ సుచిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు ఎపి నాయుడు స్వామి తెలిపారు.
పరిసర ప్రాంత వాసులు కూడా ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# స్వదేశీ వస్తువుల వినియోగం పట్ల అవగాహన తెలియజేస్తున్న బి జె పి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు





**జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( ప్యాపిలి)**
బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు, బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు సూచనల మేరకు, ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ లో భాగంగా ప్రతి ఇంట స్వదేశీ–ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో బిజెపి ప్యాపిలి మండల అధ్యక్షులు కే. బి.దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో
ఈ కార్యక్రమ ఇంచార్జి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాజుల ఉషా లక్ష్మి ముఖ్య అతిథి మరియు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ మాట్లాడుతూ,
స్వదేశీ వస్తువుల వినియోగం పట్ల కలిగే ప్రయోజనాలను గురించి మరియు గోడ స్టిక్కర్లను అతికించి పాంప్లెట్లను ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ చేసికే.సి. మద్దిలేటి, రామాంజనేయులు, చంద్రకళ, మామిళ్ళపల్లి మద్దిలేటి, మల్లికార్జున, ఓబుల్ రెడ్డి,సీతారాముడుమరియుబిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# దేవళం పల్లెలో జరిగే తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి: పోలి రెడ్డి సుబ్బారెడ్డి

**జనసముద్రం న్యూస్ నవంబర్ 04**
లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరాజుగారి పల్లె పంచాయతీ దేవళంపల్లె నందు జరిగే టిడిపి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ డిసిసి అధ్యక్షుడు పోలిరెడ్డి సుబ్బారెడ్డి పిలుపునిచ్చాడు
ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి విచ్చేయుచున్నారు కావున టిడిపి కార్యకర్తలు, మండి పల్లి అభిమానులు, తెలుగుదేశం నాయకులు ప్రజలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని



పేర్కొన్నారు

# మొంథా తుఫాన్ ప్రభావం చూపించిన ప్రాంతాల్లో ప్రజలు, మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా నిత్యావసరాలు పంపిణీ చేస్తుంది అని చింతలపూడి నియోజకవర్గం. ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ అన్నారు.




**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 04**
చింతలపూడి మండలం. ప్రగడవరవో గ్రామం లో ఎన్ టీ ఆర్ విగ్రహం వద్ద మత్స్యకారులకు ప్రతి కుటుంబానికి మత్స్యకారులకు రూ.50 కేజీలు బియ్యం, లీటర్ నూనె, కేజీ కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదారను అందించారు.
ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ
ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పేదలు, మత్స్యకారులకు కొంత ఊరట కలిగిస్తాయని అన్నారు.కూటమి ప్రభుత్వం హయాంలో అందరకి న్యాయం జరుగుతుంది. విపత్కర పరిస్థితిలో కూటమి ప్రభుత్వం అందర్నీ ఆదుకుంది.

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

- ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు, సురక్షిత ప్రసవం
- ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం రెట్టింపు
- వైద్య సిబ్బందికి తల్లిదండ్రుల సన్మానం

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్, నవంబర్ 04**
జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన బోగ భిక్షపతి – కరుణ దంపతుల కుమార్తె ప్రవళిక, అక్టోబర్ 30, 2025 గురువారం రోజున,
హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇది ప్రవళిక కు రెండవ కాన్పు కావడం విశేషం. ఆమె మొదటి ప్రసవం కూడా ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. అయితే, రెండవ గర్భధారణ సమయంలో, ప్రవళిక గర్భాశయంలో కణితి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న అపార నమ్మకంతో, ప్రవళిక కుటుంబసభ్యులు ఇక్కడే చికిత్సకు మొగ్గు చూపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అత్యంత నైపుణ్యంతో, ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు మరియు ప్రసవంరెండింటినీ విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో, గర్భాశయాన్ని తొలగించకుండానే కణితిని తొలగించి, ప్రవళిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, క్లిష్టమైన చికిత్సలు కూడా సురక్షితమైనవి,నమ్మకమైనవనిమరోసారిరుజువైందని



ప్రవళిక భర్త మంతెన ప్రవీణ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిపై తమకున్న నమ్మకం రెట్టింపు కావడంతో, ఆయన మంగళవారం రోజున ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి, స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల





**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(నవంబర్.04)జనసముద్రం న్యూస్ భువనగిరి:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్ 330,331,332 బూతుల ఎలక్షన్ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యాషిల్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు మంచాల రవికుమార్,అజీమ్ భాయ్, సిలివేరు మధు,మదర్ పాష,షేక్ మజార్,అజయ్, మహేష్,వినోద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి నీ మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి అధికారుల సంఘం,

**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 4:**
**మంచిర్యాల జిల్లా ప్రతినిది**
. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్, నూతనంగా ఎన్నికైన సభ్యులు ఇతర కమిటి సభ్యులు కలిసి మంగళవారం రోజున జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ఈడి. శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ శ్రీ ఎం నరసింహారావు , జీఎం(పిసిఎస్) & (ఓ&ఎం) శ్రీ మదన్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.
ఈ సందర్బంగా కమిటి సభ్యులు తమ డిమాండ్లను పరిష్కరించాలని ఈడి , జిఎంలకు వేరువేరుగా మెమొరాండం అందచేయడం జరిగింది.
తదుపరి నూతనంగా ఎన్నికైన సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ డి. పంతులా , మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి చాలా సార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా సింగరేణి అధికారుల సమస్యలను పరిష్కరించలేదని తెలియజేసారు.




అలాగే పీఆర్పీ బకాయిలను ఇప్పటివరకు
చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యంఅధికారులసమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీఎంనరసింహారావు జీఎం(పిసిఎస్) & (ఓ&ఎం) శ్రీ మదన్మోహన్ , కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ డి పంతులా గారు, సెక్రటరీ శ్రీ సంతోష్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్1 శ్రీ జనగామ శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్2 అప్పారావు గారు, శ్రీ కేవి శ్రీనివాస్ , రమేష్ గారు, జాయింట్ సెక్రటరీ శ్యామల , మోబిన్ , ఠాకూర్ మోహన్ సింగ్ , బి. శంకర్ గారు పాల్గొన్నారు.

# గొర్రెల దొంగల వెంటనే పట్టుకొని బాధితులకు భరోసా కల్పించాలి డీసీపీ ఆకాంక్ష్ కు జిఎంపిఎస్ జిల్లా కమిటీ విజ్ఞప్తి



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(నవంబర్.04)జనసముద్రం న్యూస్ :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గొర్రెల దొంగలను వెంటనే గుర్తించి బాధితులకు భరోసా కల్పించాలని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ ను కోరారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.
ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ వేగవంతం చేసి నిందితులను త్వరగా గుర్తించి చట్ట పరిధిలో కఠినంగా శిక్షించి వృత్తిదారులకు నష్ట పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.గత నాలుగు నెలల కాలంలో జిల్లాలోని భువనగిరి,బీబీనగర్, పోచంపల్లి మండలాలలో జరిగే వరుసగా
జరుగుతున్న గొర్రెల దొంగతనాలను చూసి గొల్ల కురుమలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వడపర్తిలో మేడబోయిన బాలయ్య మందలో అక్టోబర్ 28న 50గొర్రెలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకుపోయారని, గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధి నీలంబావి, రాయరావుపేట ప్రాంతాలలో సుమారు 47 గొర్రెలు,1పొట్టేలు,3మేకలు దోపిడీకి గురయ్యాయని, ఇట్టి విషయాన్ని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు దాటినా ఎటువంటి పురోగతిలేదనిఆవేదనవ్యక్తంచేశారు.రాయరావుపేట, వడపర్తిలో జీవాలను ఎత్తుకెళ్ళిన వ్యక్తులు,నాలుగు చక్రాల వాహనం సిసి పుటేజీలో నమోదైన వీడియోలను బాధితులు పోలీసులకు చూపెట్టినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.
హైదరాబాద్ నగరం పరిసర ప్రాంతాలలో జీవాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి.వీటిని అరికట్టేందుకు రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,అధ్యక్షులు మద్దెపురం రాజు,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,రాష్ట్రకమిటీసభ్యులుఎల్లంలసత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు క్యాసాని నవీన్,బీమగోని బాలరాజు,నరాముల గణేష్,బుగ్గ లక్ష్మయ్య, బాధితులు మేడబోయిన బాలయ్య,మన్నెబోయిన రాములు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన గంగారం ఎంప్లాయిస్ అండ్ గ్రాడ్యుయేట్ కమిటీ సభ్యులు

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం నవంబర్ 4..**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన డి వైష్ణవి గ్రూప్ వన్ మంగళవారం గంగారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పలుకుతూ ఎంపీడీవో కు పూల బొకే అందించి శాలువా కప్పి కమిటీ సభ్యులు పరిచయం
చేసుకోవడం జరిగింది.
ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో నియామకమైన మహబూబాబాద్ ఐదుగురు ఎంపీడీవోలను కేటాయించగా వారిలో నర్సంపేట వాస్తవ్యులు డివైష్ణవి నీ గంగారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా తెలంగాణ ప్రభుత్వం నియమించడం జరిగింది.
కాగా తన మొదటి పోస్టింగ్ మారుమూల గ్రామమైన గంగారం మండలం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నూతన గంగారం మండలానికి అన్ని విధాలుగా అభివృద్ధిని చేసి చూపిస్తానని ఎంపీడీవో వైష్ణవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎంప్లాయిస్ అండ్ గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు



జజ్జరి రాము గౌరవ అధ్యక్షులు మొల్కం వీరస్వామి. ప్రచార కమిటీ సభ్యులు మరియు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ మెంతిని సురేష్.ఏదలపెల్లి శంకర్ మోకల ప్రశాంత్ ఈసం రణధీర్ సన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డాగ్స్ తో పోలీసుల తనిఖీలు



**జనసముద్రం న్యూస్, కోహెడ నవంబర్ 4:**
**(కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్స్ తో మంగళవారం స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు.

గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ నిమిత్తం మండల కేంద్రంలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు,అలాగే ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో స్థానికపోలీసులు తనిఖీలు నిర్వహించడం జరిగింది.
గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై అభిలాష్ అన్నారు.గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని,యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు,మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ :-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:నవంబర్ 4:**

మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను గోదావరి లోకి వదిలారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించారని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తారని తెలిపారు. 15 నుండి 20 రోజులలో పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేశామని తెలిపారు. చేపల పై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాద భాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శ

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజెసిన మాజీ ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (నవంబర్ 5)**

నిన్న చేవెళ్ల మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో తాండూరు టౌన్ తో పాటు వివిధ గ్రామాలకి చెందిన 13 మంది మృతి చెందారు.ఈ బస్ ప్రమాదం లో మరణించిన కుటుంబాలను ఈరోజు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు.తాండూర్ పట్టణ ప్రాంత వాసులు ఖలీద్,ముస్కాన్,తబస్సుం కుటుంబాలను పరామర్శించారు. యాలల్ మండలం లో లక్ష్మి నారాయణపూర్ లో అఖిల రెడ్డి అంత్రక్రియలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు.
యాలాలమండలంపేర్కంపల్లి,గ్రామంలోనందిని,తానుష, సాయి ప్రియ,కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందనీ తేలిపారు.యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను ఓదార్చి చిన్నారులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు.
మృతుల కుటుంబాలకు పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మట్లాడుతు ఆ కుటుంబాల భాద చూసి మనసు కలిచివేసిందని ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబాలకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుతున్నట్లు తేలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు నయీం అప్పు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ కళాశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(నవంబర్.04)జనసముద్రం న్యూస్ :**

ఘట్కేసర్ గురుకుల్ కళాశాలలో గురుకుల పరిరక్షణలో భాగంగా గురుకుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ సహకారంతో ఓ.ఎన్.జి.సి వారి సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ను తన సొంత ఖర్చులతో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గురుకుల్ కళాశాలలో దాన్ని మరమ్మత్తు చేసి మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,జేఏసీ కన్వీనర్ మారాం లక్ష్మారెడ్డితో కలిసి మంగళవారం రోజున ప్రారంభించడం జరిగింది.విద్యార్థులు సేవ్ గురుకుల్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గురుకుల్ పరిరక్షణ సమితి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.
అనంతరం మరుగుదొడ్ల పనులను పర్యవేక్షించి



త్వరలో విద్యార్థులకు అందుబాటులో వచ్చేటట్టు చేస్తామని అన్నారు.మరియు తన సొంత ఖర్చుతో గురుకుల్ రైల్వే గేట్ ప్రహరీ గోడ అసంపూర్తిగా మిగిలి ఉన్నందున అది పూర్తి చేయుటకు తన సొంత గ్రామమైన ఘట్కేసర్ కి శ్రేయోభిలాషి





కందకట్లమాధవరెడ్డి ఇనుప కంచెను మంగళవారం రోజునపనులను ప్రారంభించారు.
ఈకార్యక్రమంలోగురుకుల్పరిరక్షణసమితిసభ్యులు, శ్రేయోభిలాషులు,విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులో మద్యం తాగుతూ యువకుడు మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 4:-**

మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లిలోని దినకర్ వైన్స్ లో మద్యం తాగుతూ ఓ యువకుడు మృత్యువాత పడటం మంగళవారం సాయంత్రం తీవ్ర కలకలం రేపింది. ఆ వివరాలు:సుమారు 30 ఏళ్ళ వయసున్న గుర్తుతెలియని యువకుడు నీరుగట్టువారి పల్లి లోని దినకర్ వైన్స్ లో ఏర్పాటు చేసిన పర్మిట్ రూంలో మద్యం సేవిస్తూ అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.



# పేడ దిబ్బలో లభ్యమైన పురిటిబిడ్డ-చిత్తూరు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సోమల, నవంబర్ 4:-**

చిత్తూరు జిల్లాలోని సోమల మండలం ఎర్రంవారి పల్లె గ్రామం లో పేడ దిబ్బలో పురటిబిడ్డ (ఆడ) లభ్యం అయింది. గ్రామస్తులు ఐసీడీఎస్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఆ శిశవును ఐసీడీఎస్ సిబ్బంది చిత్తూరు శిశు విహార్కు తరలించారు. ఘటన సభ్యసమాజం తలదించుకునేలా వుంది.

# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్.

**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 4**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం రామ సింగవరం శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మంగళవారం ఎస్సై తన సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 20,200/- నగదు స్వాధీనం చేసుకున్నారు అలాగే 19 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసామని ఎస్సై సుధీర్ తెలిపారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నియామకం,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 4:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కన్వీనర్ సిపతి సాయి కుమార్ ,ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నియమించినట్లు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మహేష్ వర్మ తెలిపారు, నూతనంగా సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా నియామకమైన శ్రీపతి సాయి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న, పార్టీ సిద్ధాంతాలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ వర్గాలకు జరుగు తున్న విస్తృతంగా సోషల్ మీడియా ద్వారావెలుగులోకి తేవడానికి కృషి చేస్తానని అన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 4)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని చింతల్ టానా వద్ద ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ హెల్మెట్ లేని వారికి అవగాహన కల్పిస్తూ హెల్మెట్ లేని వారికి హెల్మెట్ లేకుంటే ప్రమాదం జరుగుతే మిమ్మల్ని నమ్ముకుని ఉన్న మీ ఇంటి వల్ల పరిస్థితి ఎలా ఉంటుంది అని ఎట్టి పరిస్థితుల్లో హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ డ్రైవింగ్ చేసినవారికి డ్రింక్ చేసి వాహనం నడిపితే మిమ్మల్ని నమ్ముకొని వెహికల్ లో కూర్చున్న వారి పరిస్థితి ఏంటి అని డ్రింక్ చేసి వెహికల్ నడిపితే చట్ట విరుద్ధమని డ్రింక్ చేసిన వారికి ఫైన్ లు వేయడం జరిగింది.




# చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (నవంబర్ 4)**

నిన్న చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను తాండుర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈరోజు పరామర్శించారు. వికారాబాద్ మరియు చేవెళ్ల ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు.బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చుడాలని అధికారులు,వైద్య సిబ్బందిని కోరారు.అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వారి వెంట తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు నయీం అప్పు తాండూరు పార్టీ మండల అద్యక్షుడు రవీందర్ రెడ్డి తధితరులు ఉన్నారు.

# బహుజన కులాల చైతన్య వేదిక 42% బిసి రిజర్వేషన్ కొరకు సాధన



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04**

మల్కాజిగిరి 42% బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య మాజీ ఐఏఎస్ చిరంజీవులు డాక్టర్ విశారదన్ మహారాజ్ బాలరాజ్ గౌడ్ పిలుపు మేరకు ఈరోజు 04/11/25 మంగళవారం ఉదయం 11.30 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి బహుజన కులాల చైతన్య వేదిక మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ప్రతినిధులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో బహుజన కులాల నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, జినికుంట్ల రమేష్ గౌడ్, కరణం గోపి, బత్తిని నర్సింహ గౌడ్, జీడి నవీన్ గౌడ్, పూలపల్లి సుందర్ యాదవ్, ప్రకాష్, అప్పాల శ్రీనివాస్, తోట నాగేష్, సంజయ్, రెడ్డిపల్లి శ్రీనివాస్, రాజు గౌడ్, రమేష్, జోగుశ్రీనివాస్, సుధాకర్, నర్సింగ్ రావు, హరికృష్ణ యాదవ్, మధు, దశరథ, రాములు, యాదగిరి,లక్ష్మణ్,ఆంజనేయులు,తదితరులుపాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram